

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



బీజేపీతో పొత్తు చర్చలు నేటికి వాయిదా

8

మహిళల భవిష్యత్ కోసమే 'కలలకు రెక్కలు'

- రాజకుమారి

8

తిరుమల పవిత్రతను మంటగలుపుతున్న 'అ'ధర్మారెడ్డి

- బుచ్చి రామ్‌ప్రసాద్

4

**Voice of the leader**

ఆడబిడ్డల కోసం 'కలలకు రెక్కలు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఆర్థిక పరిస్థితులు అనుకూలించని ఆడబిడ్డల కోసం సరికొత్త కార్యక్రమం తీసుకొస్తున్నాం. కలలకు రెక్కలు పథకాన్ని మన ప్రభుత్వంలో అమలుచేస్తాం. ఇంటర్ విద్యను పూర్తి చేసుకున్న ఆడబిడ్డలపై చదువుల కోసం రుణాలు తీసుకుంటే ప్రభుత్వమే పూచీకత్తుగా ఉంటుంది. కోర్సు కాలానికి ఋణంపై వడ్డీ కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఈ పథకంలో మీ పేరును kalalakurekkalu.com ద్వారా నమోదు చేసుకోవాలి.

- నారా చంద్రబాబునాయుడు



## ఆశావహులకు చంద్రబాబు భరోసా

- టిక్కెట్ రానివారికి న్యాయం చేస్తామని హామీ
- పార్టీ విజయానికి కృషి చేయాలని దిశానిర్దేశం
- అధినేత నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్న నేతలు

అమరావతి: సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపికకు సంబంధించి విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకునే నిర్ణయాలను నాయకులు అర్థం చేసుకుని కలిసి పనిచేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు కోరారు. ఢిల్లీలో ఉన్న చంద్రబాబు ఒకవైపు పొత్తు విషయమై బీజేపీ పెద్దలతో చర్చిస్తూనే మరోవైపు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై టీడీపీ సీనియర్ నేతలు,

- మిగతా 4లో...

## ఆడబిడ్డల ఉన్నత చదువులకు ఊతం

# కలలకు రెక్కలు

టీడీపీ-జనసేన ప్రభుత్వంలో కొత్త కార్యక్రమం

యువతతో సమావేశంలో నారా భువనేశ్వరి వెల్లడి

- ఉద్యోగాలు ఇచ్చే నాయకుడికి ఓటు వేయండి
- సీమ నుంచి వలసలు ఆగాలంటే చంద్రబాబు రావాలి
- నేటి పాలకులు రాష్ట్రాన్ని దోచుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు

2




**55 కౌంట్‌డౌన్ కామెంట్రీ**



లోక్‌సభ ఎన్నికల్లో వైసీపీదే హవా అని మరో సర్వే స్పష్టం చేసింది. టైమ్స్ నౌ ఈటీజీ సర్వేలో... మొత్తం 25 సీట్లలో వైయస్సార్సీపీ 21 నుంచి 22 స్థానాలను కైవసం చేసుకుంటుందని అంచనా వేసింది.

పాలనకు మార్కులేస్తే
సున్నాలకు సున్నాలు..
గాలిమాటు సర్వేలతో
మార్చలేవు ఫలితాలు!!

పైనుంచీ కిందివరకు
డాంబికాల మాటలు
అభివృద్ధికి పాతరేసె
చేష్టలుడిగె చేతలు!!

కళ్లు మూసి కనగలవా
రాష్ట్ర ప్రజల కష్టాలు
జోస్యాలతో రాల్చగలవ
ఓట్ల చింతకాయలు..!?

గద్దె దిగే రోజొచ్చెను
సిద్ధమవ్వు జగనన్నా
తాడేపల్లి శిబిరానికి
తాళమేయ తప్పదన్న!!

-మహాదేవ

## తల్లి, చెల్లిని తరిమేసిన జగన్..

# మహిళా సంక్షేమంపై మాట్లాడటమా

పుట్టపర్తి సభలో విరుచుకుపడ్డ లోకేష్

- తండ్రిని చంపిందెవరని చెల్లి అడుగుతోంది
- జగన్ నోరు జవాబు చెప్పాలి
- మద్యనిషేధంపై మాటతప్పి మహిళలకు మోసం
- కలిసికట్టుగా పోరాడి సైకోను తరిమికొట్టాలి

5



## జగన్ ఓ బిల్డప్ బాబాయ్

6

## అధైర్యం వద్దు.. అండగా ఉంటాం



- కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ భరోసా
- కోడుమూరు నియోజకవర్గంలో 'నిజం గెలవాలి'
- నాలుగు కుటుంబాలకు పరామర్శ
- రూ. 3లక్షల ఆర్థిక సాయం అందజేత

3

## 17న చిలకలూరిపేట సభకు బస్సులు ఇవ్వాలి

- ఆర్టీసీ ఎండీకి అచ్చెన్నాయుడు లేఖ

- వివరాలు 3 పేజీలో..

## వైసీపీ ఓ పెద్ద కళంకిత!

9

చైతన్యరథం

# ఆడబిడ్డల ఉన్నత చదువులకు ఊతం 'కలలకు రెక్కలు'

- టీడీపీ-జనసేన ప్రభుత్వంలో కొత్త కార్యక్రమం
- ఉద్యోగాలు ఇచ్చే నాయకుడికి ఓటు వేయండి
- సీమ నుంచి వలసలు ఆగాలంటే చంద్రబాబు రావాలి
- నేటి పాలకులు రాష్ట్రాన్ని దోచుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు
- యువతతో సమావేశంలో నారా భువనేశ్వరి వెల్లడి



పత్తికొండ (చైతన్యరథం): ఆడబిడ్డల చదువులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా 'కలలకు రెక్కలు' అనే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు టీడీపీ అధినేత చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక.. ఇంటర్ పూర్తి చేసుకుని పై చదువులకు వెళ్ళాలి అనుకునే విద్యార్థినుల కోసం 'కలలకు రెక్కలు' కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు భువనేశ్వరి తెలిపారు.

ఈ పథకం కింద ప్రొఫెషనల్ కోర్సులు నేర్చుకునే విద్యార్థినులకు ప్రభుత్వ గ్యారెంటీ తో బ్యాంక్ రుణాలు ఇప్పిస్తారు. విద్యార్థినులు బ్యాంక్ నుంచి పొందే రుణాలకు వడ్డీ పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుంది. అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ- జనసేన ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని భువనేశ్వరి చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపి ఈకార్యక్రమ బ్రోచర్ ను భువనేశ్వరి ఆవిష్కరించారు. ఆసక్తి ఉన్న విద్యార్థినులు కలలకు రెక్కలు.కామ్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. నిజం గెలవాలి కార్య క్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గంలో పర్య టిస్తున్న నారా భువనేశ్వరి... మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువతతో సమావేశం అయ్యారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం కోసం, యువత తమ భవిష్యత్ కోసం టీడీపీ - జనసేనకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ... వచ్చే ఎన్నికలు మంచికి చెడుకి మధ్య జరిగే యుద్ధం, విధ్వం సానికి వ్యతిరేకంగా జరిగే యుద్ధం అన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో పారదర్శకత లేని, అభివృద్ధి, సంక్షే మం ఇవ్వని నేతలను ప్రజలు ఎన్నుకున్నారని, దీని వల్ల రాష్ట్రం చాలా నష్టపోయిందని ఆమె అన్నారు.

ప్రజల స్వేచ్ఛను లాక్కున్న ఆ పాలకుడు అధికారాన్ని తన ఆస్తి కూడబెట్టుకోవడానికి వాడుకున్నాడు అని విమర్శించా రు. అతని పాలనలో ధనికులు ఇంకా ధనికులు అయ్యారు. కానీ పేదవాడు మరింత పేదవాడు అయ్యాడన్నారు. ఇలాంటి పేదల వ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించాలని భువనేశ్వరి పిలుపునిచ్చారు.

### యువత - మొదటి ఓటర్లు

మొదటి సారి ఓటు హక్కు వచ్చిన యువకులకు భువనేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు. మీ అమూల్య మైన ఓటును ఆలోచించి వినియోగించుకోవాలి అని చెప్పారు. మీ ఓటు మీ భవిష్యత్ ను నిర్ణయిస్తుంది అని చెప్పారు. ఒక మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు మీ ఓటు హక్కుని వినియోగించాలి అని సూచించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని, ఓటు వేయాలని ఆమె సూచించారు. ఉద్యోగ అవకాశాలు సృష్టించి ఆర్థిక వ్యవస్థని మెరుగుపరిచే ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడం మన బాధ్యత అన్నారు. ఇప్పటి నాయకు లు సమాజాన్ని విభజించి పాలించడమే ధ్యేయంగా చేసుకున్నారు. తమ అక్రమార్జన మాత్రమే నేటి పాలకు లకు ముఖ్యమైపోయిందని భువనేశ్వరి విమర్శించారు.

### నిరంతర ప్రగతి శ్రామికుడు

చంద్రబాబునాయుడు మన బిడ్డలకు ఉద్యోగాల గురించే ఎప్పుడూ చర్చించేవారు. ప్రగతి కోసం నిరం తరం శ్రమించేవారు. నైపుణ్యాలు పెంచి మంచి ఉద్యో గాలు వచ్చేలా చేశారు. 2014 నుంచి 2019 మధ్య కర్నూలు జిల్లాలో, పత్తికొండలో కూడా చంద్రబాబు ఎంతో అభివృద్ధి చేశారు.సీమ ప్రాంతంలో సాగునీటిపై దృష్టిపెట్టారు. తెలుగు గంగ వంటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేశారు. ముచ్చుమర్రి లిఫ్ట్, పులకుర్తి లిఫ్ట్, సిద్దాపురం లిఫ్ట్,గోరకల్లు రిజార్వాయర్,అవుకు టన్నెల్, పులికనుమ లిఫ్ట్‌ప్రాజెక్టులు పూర్తిచేశారు.ప్రపంచంలోనే మూడో పెద్ద సోలార్‌పార్కు కర్నూల్‌లో వచ్చేలా చేశా రు. ఓర్వకల్లు ఎయిర్ పోర్టుని 18నెలల్లో పూర్తిచేశారు. కర్నూల్‌లో ఉర్దూ యూనివర్సిటీ,ఐఐఐటీ, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేశారంటూ కర్నూలు జిల్లాలో గత తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను భువనేశ్వరి వివరించారు.

### అరాచక పాలనపై యువత పోరాడాలి

కానీనేటి ప్రభుత్వపాలనలో రాయలసీమ యువత, ప్రజలు ఉపాధి కోసం వలస వెళుతున్నారు. ప్రజల జీవితాలు నేడు భారంగా మారాయి. ఇవన్నీ చూసి లోకేష్ మిషన్ రాయలసీమ డిక్లరేషన్ ప్రకటించారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కర్నూలుని వ్యవసా య పరికరాల ఉత్పత్తి కేంద్రంగా, వ్యవసాయ పరిశోధ నలకు కేంద్రంగా మారుస్తాం. చిత్తూరుని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా, అనంతపూర్‌ని ఆటోమొబైల్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే...18 ఏళ్ళు నిండిన ప్రతి ఆడ బిడ్డకి నెలకి రూ.1,500, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థి కోసం ఏడాదికి రూ.15,000 సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తాం అని ప్రకటించారు. అందుకే ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా కొత్త ఓటర్లు మనస్సాక్షితో అడుగులు వేయాలని భువనేశ్వరి కోరారు. తెలుగుదేశం గెలిస్తేనే సామా న్యులు, పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. మీరు టీడీపీకి ఓటు వేయడం ద్వారా ఈ ధర్మ యుద్ధంలో పాల్గొని ఈ అరాచక పాలనపై పోరాడాలి. ధర్మాన్ని కాపాడాలి, శాంతిని తీసుకురావాలి అని భువనేశ్వరి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అన్నారు.

## సీమ కష్టాలు తీరాలంటే చంద్రబాబు సీఎం కావాలి

- నీళ్లు, పెన్షన్లు, కరెంటు బిల్లుల సమస్యలకు అప్పుడే పరిష్కారం
- కోడుమూరు మహిళలతో భువనేశ్వరి

కోడుమూరు (చైతన్యరథం): టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాయలసీమ ప్రజల కష్టాలు తీరతాయని నారా భువనేశ్వరి అన్నారు. కర్నూలు జిల్లా,కోడుమూరు నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా శుక్రవారం తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మహిళలతో భువనేశ్వరి మాట్లాడారు. తమకు సరిగా నీళ్లు రావడం లేదని, అర్హత ఉన్నవారికి పెన్షన్లు ఇవ్వడం లేదని, కరెంటు బిల్లుల భారం ఎక్కువైందని భువనేశ్వరికి ఈ సందర్భంగా మహిళలు విన్నవించుకున్నారు. దీనిపై భువనేశ్వరి స్పందిస్తూ... ఇంటింటికీ మంచినీరు రావాలన్నా, అర్హులందరికీ పెన్షన్లు రావాలన్నా, విద్యుత్ ఛార్జీలు తగ్గాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతాయన్నారు యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే టీడీపీ-జనసేన ప్రభుత్వం తప్పనిసరిగా అధికారంలోకి రావాలి. మంచినీళ్లు అడిగితే ట్రాక్టర్‌తో గుద్ది చంపడం, కళ్లు పీకేయడంవంటి రాక్షసపూరిత చర్యలకు వైసీపీ ప్రభుత్వం పాల్పడుతోంది. మహిళలకు రక్షణ లేదు. ఆడపిల్లలకు కూడా గంజాయి అలవాటు చేసి, అత్యాచారాలకు పాల్పడుతున్నారు. చదువు పూర్తయిన యువత నిరుద్యోగుల్లా మిగిలిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులన్నింటినీ తాకట్టు పెట్టి ఆ అప్పుల భారాన్ని పేదవాళ్లపై మోపుతున్నారు. ఇలాంటి పరిస్థితులన్నీ పోవాలన్నా, రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలన్నా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని భువనేశ్వరి అన్నారు.

## ఆడబిడ్డల కోసం 'కలలకు రెక్కలు': చంద్రబాబు

పత్తికొండ(చైతన్యరథం):ఆర్థిక పరిస్థితులు అనుకూలించని కారణంగా మన ఆడ బిడ్డలు ఇంటికే పరిమితం కాకూడదు అన్న ఆశయంతో, 'కలలకు రెక్కలు' అనే పథకాన్ని మన ప్రభుత్వం వచ్చాక అమలు చేయబోతున్నామని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ పథకం గురించి శుక్రవారం ఎక్స్‌లో చంద్ర బాబు పోస్ట్ చేశారు. ముందుగా మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమాజంలో సగం జనాభా మాత్రమే కాదు, సమాజ శక్తిలో సగం. అందుకే మహిళలను తోబుట్టువుల్లా చూసిన ఏకైక పార్టీ తెలుగుదేశం. వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారిలో ఆత్మవిశ్వాసం నింపి, ఆర్థిక స్వావలంబనకు నిరంతరం పని చేసింది తెలుగుదేశం. విద్య, ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపింది తెలుగుదేశం.

నేడు మళ్లీ మహిళలను మహాశక్తులుగా మార్చేందుకు హామీ ఇచ్చిందే మహాశక్తి పథకం. ఈపథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15,000 చొప్పున ఆర్థిక సహాయం, ప్రతి మహిళకు నెలకు రూ.1,500ల ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు చొప్పున అందిస్తాం.

ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకున్న ఆడబిడ్డలుపై చదువులు చదివేందుకు తీసుకునే రుణాలకు ప్రభుత్వమే పూచీకత్తుగా ఉంటుంది. అంతేకాకుండా కోర్సు కాలానికి ఋణంపై వడ్డీ కూడా ప్రభుత్వమే భరిస్తుంది. కలలకు రెక్కలు పథకంలో



మీపేరును ఇప్పుడే నమోదు చేసుకోవచ్చు. అందుకోసం kalalakurekkalu.com వెబ్‌సైట్‌కు వెళ్లాలని చంద్రబాబు సూచించారు.



## శివాలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు

పత్తికొండ (చైతన్యరథం): మహాశివరాత్రిని పురస్కరించుకుని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివునికి భువనేశ్వరి ప్రత్యేకపూజలు చేశారు. కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం, మండగిరి గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకున్న భువనేశ్వరికి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకపూజల అనంతరం భువనేశ్వరికి అర్చకులు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందించారు.



# అధైర్యం వద్దు.. అండగా ఉంటాం

- కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ భరోసా
- కోడుమూరు నియోజకవర్గంలో 'నిజం గెలవాలి'
- నాలుగు కుటుంబాలకు పరామర్శ
- రూ. 3లక్షల ఆర్థిక సాయం అందజేత









కర్నూలు(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణమని, వారికి, వారి కుటుంబాలకు కష్టం వస్తే ఆదుకోవడానికి ఎంత దూరమైనా వెళతామని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. అధినేత కోసం ప్రాణాలు వదిలిన కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని, వారి కన్నీరు తుడుస్తామని భరోసా ఇచ్చారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనస్తాపానికి గురై మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందించేందుకు నిజం గెలవాలి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా భువనేశ్వరి శుక్రవారం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో పర్యటించి, నలుగురు కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. మృతి చెందిన కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యకర్తల కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

కోడుమూరు మండలం, పైలకుర్తి గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 3వ తేదీన మృతిచెందిన నాగార్జున గౌడ్(55) కుటుంబాన్ని,గూడూరు మున్సిపాలిటీ, 18వ వార్డ్‌లో గత ఏడాది సెప్టెంబర్ 14న మృతి చెందిన మండ్ల గౌరన్న(65) కుటుంబాన్ని, ఆ ప్రాంతంలోనే గత ఏడాది సెప్టెంబర్ 15న మృతి చెందిన షేక్షావలి (68) కుటుంబాన్ని, గూడూరు మండలం, పెంచికలపాడు గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 17న మృతి చెందిన మహమ్మద్ బాషా(50) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థికసాయం అందచేశారు.

**కార్యకర్త కుమారుడిని ఉచితంగా చదివిస్తాం**

పెంచికలపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త మహబూబ్ బాషా కుటుంబాన్ని పరామర్శించిన సందర్భంగా పిల్లల గురించి భువనమ్మ వివరాలు తెలుసుకున్నారు.

మహబూబ్ బాషాకు ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడిని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

అతడు 8వ తరగతి చదువుతుండగా, కుమార్తెలు గతంలోను ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు మానేశామని వివరించారు. మహబూబ్ బాషా కుమారుడు షేక్షావలిని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఉచితంగా చదివిస్తానని భువనమ్మ హామీ ఇచ్చారు.

ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో

## ముగిసిన 'నిజం గెలవాలి'

*- మూడు రోజుల్లో 15 కుటుంబాలకు పరామర్శ*

*- ఆర్థికసాయం అందజేత*

ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన శుక్రవారం ముగిసింది. మూడు రోజుల పాటు అనంతపురం, కళ్యాణదుర్గం, రాయదుర్గం, గుంతకల్లు, పత్తికొండ, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటించారు. అనంతపురంలో 1, కళ్యాణదుర్గంలో 3, రాయదుర్గంలో 1, గుంతకల్లులో 2, పత్తికొండలో 3, ఆలూరులో 1, కోడుమూరులో 4 కుటుంబాలను పరామర్శించారు. మూడు రోజుల్లో 15 కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు బాసటగా నిలబడ్డారు. పత్తికొండలో మొదటిసారి ఓటు వేయబోతున్న యువతతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి, యువతకు ఓటు విలువపై అవగాహన కల్పించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కలలకు రెక్కలు అనే పథకానికి సంబంధించిన వెబ్ సైట్, బ్రోచర్ విడుదల చేశారు. యువతులు ఆర్థిక సమస్యలతో ప్రొఫెషనల్ కోర్సులు చదవలేక ఇంటికే పరిమితం కాకుండా ప్రభుత్వమే ష్యూరిటీతో లోన్లు ఇప్పించేందుకు కలలకు రెక్కలు పథకం ద్వారా టీడీపీ-జనసేన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కలలకు రెక్కలు పథకం పట్ల సంతోషం వ్యక్తం చేసిన యువత సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## 17న చిలకలూరిపేట సభకు బస్సులు ఇవ్వాలి

*- ఆర్టీసీ ఎండీకి అచ్చెన్నాయుడు లేఖ*



అమరావతి (చైతన్యరథం): ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేటలో టీడీపీ - జనసేన ఉమ్మడిగా నిర్వహిస్తున్న బహిరంగసభకు జనాన్ని తరలించేందుకు అవసరమైన బస్సులు కేటాయించాలని ఆర్టీసీ అధికారులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆర్టీసీ వైస్ చైర్మన్, ఎండీకి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్నందున ఈ నెల 17న చిలకలూరిపేటలో టీడీపీ - జనసేన భారీస్థాయిలో ఉమ్మడి సమావేశం నిర్వహించనున్నాయన్నారు. ఉభయ రాష్ట్రాలలోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ప్రజలు సమావేశానికి హాజరై తిరిగివారి గృహాలకు వెళ్లేందుకు రవాణ సౌకర్యం అత్యవసరం. గతంలో తెలుగుదేశం పార్టీ సమావేశాలకు అద్దె బస్సులు ఇవ్వాలని ఎన్నో సార్లు కోరినా ఇవ్వలేదు. అధికార పార్టీ సమావేశాలకు మాత్రం పెద్దసంఖ్యలో ఆర్టీసీ బస్సులు పంపుతూ వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నారు. కేవలం అధికారపార్టీకి మాత్రమే అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వమ్యంలో సహేతుకం కాదు. ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించే నిమిత్తం అద్దె బస్సులు ఇవ్వాలని తెలుగుదేశంపార్టీ మరోసారి కోరుతోంది. చిలకలూరిపేట సభకు అద్దె బస్సులు ఇవ్వాలని పార్టీ తరపున కోరుతున్నామని లేఖలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**అక్కచెల్లెమ్మలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

మానవాళికి ప్రాణం పోసే మహిళా లోకానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'ఆమె' లేని లోకాన్ని ఊహించుకోవడమే కష్టం. కానీ.. గత ఐదేళ్లుగా జగన్ రెడ్డి పాలనలో మహిళలు పడిన వేదన, ఆందోళన వర్ణించడం సాధ్యం కాదు. దాడులు, దౌర్జన్యాలతో మహిళాలోకం బిక్కచచ్చిపోయింది. కల్తీ మద్యంతో లక్షలాది మంది మహిళల మాంగల్యాలు తెంచారు. సొంత చెల్లెళ్లను, కన్న తల్లిని ఇంట్లోంచి గెంటేసిన దుర్మార్గుడు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. ఇన్నాళ్లూ కల్లబొల్లి మాటలతో మభ్యబెట్టారు. బటన్ నొక్కుడు అంటూ కట్టు కథలు చెబుతూ దగా చేశాడు. మహిళలు మహారాణుల్లా బతకాలని చంద్రబాబు నాయుడు అహర్నిశలు అండగా నిలిచారు. అంతర్జాతీయ వేదికలపై కూచుండబెట్టారు. డ్వాక్రాతో ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించారు. విద్య, ఉద్యోగం, ఉపాధిలో తోడ్పాటు అందించారు. కానీ, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక హత్యలు, అత్యాచారాలు తప్ప అండగా నిలవాలనే ఆలోచనే చేయలేదు. ఇన్నాళ్లూ అనుభవించిన వేదన చాలు. మహిళా శక్తిని మహాశక్తిగా గుర్తించే తెలుగుదేశం పార్టీ జెండా పట్టి.. అరాచక శక్తుల్ని తరిమికొట్టండి. మరో 40 రోజుల్లో మహిళా పక్షపాత ప్రభుత్వం రాబోతోంది. మహిళల్ని మభ్యబెట్టే రోజులు పోయి.. మహారాణుల్లా గుర్తించే ప్రభుత్వం ఏర్పడనుందని అచ్చెన్నాయుడు అన్నారు.

## దర్శి, రైల్వేకోడూరుకు కొత్త ఇన్‌ఛార్జుల నియామకం

అమరావతి(చైతన్యరథం): దర్శి, రైల్వేకోడూరు నియోజకవర్గాలకు టీడీపీ కొత్త ఇన్‌ఛార్జులను నియమించింది. దర్శికి గోరంట్ల రవి కుమార్‌ను,రైల్వేకోడూరుకు ముక్కా రూపానంద రెడ్డిని ఇన్‌ఛార్జులుగా నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. అదే విధంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ సమన్వయకర్తగా పిల్లి సత్యనారాయణమూర్తిని, సహ సమన్వయకర్తగా కటకంశెట్టి ప్రభాకర్ (బాబి)ని నియమించారు.

కాగా కురుపాం నియోజక వర్గానికి చెందిన దత్తి లక్ష్మణరావు, శింగనమల నియోజక వర్గానికి చెందిన కే.రామలింగారెడ్డిలను పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులుగా నియమించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఆశావహులకు చంద్రబాబు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లతో మాట్లాడారు. తొలి విడత అభ్యర్థుల సీట్ల ప్రకటన అనంతరం ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితులపై అభ్యర్థులతో చంద్రబాబు చర్చించి, దిశా నిర్దేశం చేశారు. 18 నియోజకవర్గాల నేతలతో శుక్రవారం చంద్రబాబు స్వయంగా మాట్లాడి ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ఆయా నియోజకవర్గాల్లో టిక్కెట్లు ఆశించి, నిరుత్సాహానికి గురైన నేతలతో మాట్లాడుతూ.. ఏ పరిస్థితుల్లో వారికి టిక్కెట్ నిరాకరించాల్సి వచ్చిందో వివరించారు. వారి రాజకీయ భవిష్యత్‌కు భరోసా ఇచ్చారు. పార్టీ కోసం పనిచేస్తే అధికారంలోకి వచ్చిన అనంతరం తగిన ప్రాధాన్యత ఇస్తామని నచ్చచెప్పారు. అధినేత స్వయంగా మాట్లాడి భరోసా ఇవ్వటంతో టిక్కెట్ రాక నిరాశకు గురైన నాయకులందరూ సంతృప్తి చెంది, పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని మాట ఇచ్చారు.

యర్రగొండపాలెంలో పార్టీ నేతలు మన్నె రవీంద్ర, ఎరిక్సన్ బాబులతో మాట్లాడిన చంద్రబాబు... ఇద్దరు నేతలు కలిసి పనిచేయాలని సూచించారు. పార్వతీపురం నియోజకవర్గ నేతలు విజయ్, మాజీ ఎమ్మెల్సీ జగదీష్‌లతో మాట్లాడి కలిసి పనిచేయాలని సూచించారు.

పార్వతీపురంలో విజయ్‌ను గెలిపించేందుకు కృషి చెయ్యాలని జగదీష్ కు సర్దిచెప్పారు. నంద్యాలలో భూమా బ్రహ్మానంద రెడ్డి, సీనియర్ నేత ఫరూక్ లతో మాట్లాడారు. ఫరూక్ కు సహకరించాలని బ్రహ్మానంద రెడ్డిని అదేశించారు. కళ్యాణ దుర్గంలో సీటు దక్కించుకున్న సురేంద్ర బాబుకు పూర్తి సహకారం అందించాలని ఉమా మహేశ్వర నాయుడు, హనుమంతరాయ చౌదరీలకు చెప్పారు. కురుపాం నేత దత్తి లక్ష్మణరావుతో మాట్లాడి, పార్టీ అభ్యర్థి తోయక జగదీశ్వరి గెలుపుకు కృషి చేయాలని సూచించారు.

అంతకుముందే రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శిగా లక్ష్మణరావును నియమించారు. చిత్తూరు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు సీకే బాబు, ఎఎస్ మనోహర్ లతో మాట్లాడి, పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. ఉంగుటూరు ఇన్‌చార్జ్ గన్ని వీరాంజనేయులు, పిఠాపురం నాయకుడు వర్మ, పోలవరం నాయకుడు బొరగం శ్రీనివాస్, నర్సాపురం నేత పొత్తూరి రామరాజు, కాకినాడ రూరల్ లో పిల్లి సత్యనారాయణ మూర్తి, తాడేపల్లి గూడెంలో వలవల బాజ్జీ లతో చంద్రబాబు మాట్లాడారు.

విశాఖ సౌత్.. గండి బాబ్జి, రామచంద్రాపురం.. రెడ్డి సుబ్రహ్మణ్యం, పాలకొండ.. నిమ్మక జయకృష్ణ, అనంతపురం.. ప్రభాకర్ చౌదరి, తిరుపతి.. సుగుణమ్మ, యలమంచిలి.. పప్పుల చలపతి రావు, ప్రగడ నాగేశ్వరరావులతో మాట్లాడి పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. పొత్తులో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో ఎవరికి సీటు వచ్చినా గెలిపించేందుకు పనిచేయాలని నేతలనే ఆదేశించారు. సీటు దక్కని ప్రతి ఒక్కరికి పార్టీ న్యాయం చేస్తుందని నేతలకు హామీ ఇచ్చారు. స్వయంగా చంద్రబాబు మాట్లాడడంతో పార్టీ కోసం పనిచేస్తామని నేతలందరూ అంగీకరించారు.

# నాటి పాపాలే నేటి శాపాలై..

## జగన్‌పై యనమల ధ్వజం

- సొంత చెల్లెళ్లకే జవాబు చెప్పలేని జగన్.. ప్రజలకు ఏం సమాధానం చెబుతారు
- అయిన వాళ్లచే ఛీ కొట్టించుకుంటున్న మోసగాడు
- విజయమ్మ, షర్మిల, సునీతకు ఏ హాని జరిగినా దానికి జగన్‌దే బాధ్యత
- సొంత బాబాయిని చంపిన అబ్బాయికి తల్లి, చెల్లి ఓ లెక్కా అని ప్రజలు భావిస్తున్నారు



అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి పాపం పండింది.. అధికారం కోసం ఆయన చేసిన పాపాలే నేడు శాపాలుగా మారి జగన్ మెడచుట్టు బిగుసుకుంటున్నాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. రక్తం పంచుకొని పుట్టిన చెల్లెళ్లే జగన్‌రెడ్డి నేరాలు, ఘోరాల గురించి చెబుతున్నారు.. ఆయన సీఎంగా అనర్హుడని వాళ్లే అంటున్నారని ఒక ప్రకటనలో యనమల విమర్శించారు. జగన్‌రెడ్డి ఒక మోసగాడని వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు ఆయన నిజ స్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నాయి. వంచన,నమ్మకద్రోహంతో మహిళా ద్రోహిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు. ఆయన వ్యవహరిస్తున్న తీరుతో మహిళా లోకం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. జగన్‌రెడ్డి లాంటి క్రూర మనస్తత్వం గల నాయకుడు ఎక్కువ కాలం రాజకీయాల్లో కొనసాగలేరు. ఆయన వ్యవహార శైలిపై తెలుగుదేశంపార్టీ మొదటి నుంచి హెచ్చరిస్తూనే ఉంది. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు ఆయన విపరీత ధోరణితో తలవంపులు తెచ్చిన మాట నిజం. పులివెందులలో చెల్లెలు సునీతారెడ్డి సభ పెట్టుకోవడానికి కూడా అనుమతి ఇవ్వకపోవడం మహిళలను అవమానించడం కాదా? సొంత కుటుంబ సభ్యుల నమ్మకమే పొందలేని జగన్ రెడ్డి ప్రజల్ని ఏ విధంగా ఉద్ధరిస్తారు? సునీతారెడ్డి, వైఎస్ షర్మిల అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పే దమ్ము జగన్‌కు ఉందా? ఎందుకు నోరు మెదపటంలేదు? అన్నకి ఓటు వేయొద్దని సొంత చెల్లెలే చెప్పిందంటే అర్థం ఏంటి? విలువలు, విశ్వసనీయత అంటూ పదే పదే మాట్లాడే జగన్‌రెడ్డి దీనిపై ఎందుకు స్పందించటం లేదు? సొంత బాబాయిని దారుణంగా చంపిన హంతకులకు వంతపాడి న్యాయం కోసం పోరాటం చేస్తున్న చెల్లెళ్లపై విష ప్రచారం చేయటమే మీ విశ్వసనీయతా? ఆఖరికి సొంత చెల్లి పుట్టుక మీద కూడా తప్పుడు ప్రచారం చేయిస్తున్న నీ లాంటి అన్న బహుశా ఏ చెల్లికి ఉండకూడదేమో? సొంత చెల్లెళ్లకే న్యాయం చేయలేని వాడివి..రాష్ట్ర మహిళలకు ఏంచేస్తావని సగటు మహిళ నిన్ను ప్రశ్నిస్తోంది జగన్‌రెడ్డి.. దమ్ముంటే సమాధానం చెప్పాలని యనమల సవాల్ చేశారు.

### మహిళా సాధికారత టీడీపీతోనే సాధ్యం

స్వర్గీయ ఎన్టీరామారావు మహిళలకు ఆస్తి హక్కు కల్పించడంతోపాటు ఎన్నికల్లో రిజర్వేషన్లను కూడాఇచ్చి ప్రోత్సహిస్తే..చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం లభించేలా అవకాశాలు కల్పించారు. మహిళల రాజకీయ, ఆర్థిక, సామాజికాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం. జగన్‌రెడ్డి పాలనలో మహిళల భద్రతగాలిలో దీపమైంది. మహిళా సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కూడా రద్దుచేసి మహిళలకు జగన్‌రెడ్డి తీవ్ర అన్యాయం చేశాడు. మహిళల ప్రగతిని పునరుద్ధరించాలనే ఉద్దేశంతో అధికారంలోకి రాగానే మహాశక్తి, ఆడబిడ్డ నిధి, పూర్ టు రిచ్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తామని యనమల చెప్పారు.

# తిరుమల పవిత్రతను మంటగలుపుతున్న 'అ'ధర్మారెడ్డి

- ఐదేళ్లుగా చేసిన పాపాలపై ఆత్మవిమర్శ చేసుకోవాలి
- రమణ దీక్షితులు ఇప్పటికైనా వాస్తవాలేమిటో నోరు విప్పాలి
- శివరాత్రి ఏర్పాట్లలో జగన్ ప్రభుత్వం విఫలం
- టీడీపీ బ్రాహ్మణ సాధికారసమితి కన్వీనర్ బుచ్చి రామ్‌ప్రసాద్ ధ్వజం

అమరావతి (చైతన్యరథం): పరమ పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రంలో ఈఓగా విధులు నిర్వహిస్తున్న ధర్మారెడ్డి, ఆ స్థానంలో కూర్చుని చేయకూడని పాపాలన్నీ చేస్తున్నారని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చిరామ్ ప్రసాద్ విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పవిత్రమైన స్థానంలో ఉన్న ధర్మారెడ్డి చేయకూడని పనులు చేశారు.. చేస్తున్నారని తప్పుబట్టారు. వివేకా హత్యకేసులో అవినాశ్ రెడ్డిని బయటకు తీసుకురావడానికి ధర్మారెడ్డి ఏకంగా సునీతారెడ్డిని కేంద్రహోంశాఖ సహాయ కార్యదర్శితో మాట్లాడించారనే విషయాన్ని సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో ఆమె బయటపెట్టడం నిజమా ..కాదా అని ప్రశ్నించారు.

### తప్పుల మీద తప్పులు

హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో పెళ్లికి వెళ్లి, రూ.2కోట్ల విలువైన చేతిగడియారం బహుమతిగా ఇవ్వచూపితే, సదరు న్యాయమూర్తి ధర్మారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన ఘటనను సదరు న్యాయమూర్తి సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లి, ధర్మారెడ్డిపై ఫిర్యాదు కూడా చేశారు. ధర్మారెడ్డి గతంలో డిఫెన్స్ సర్వీసులో ఉన్నప్పుడు ఢిల్లీ కంటోన్మెంట్ లో ఆయనపై 14 కేసులు నమోదయ్యాయి. టీటీడీ ఈవోగా తనను రాష్ట్రప్రభుత్వం నియమించాలి అనుకున్నప్పుడు తనపై ఉన్న కేసుల విషయాన్ని ధర్మారెడ్డి దాచిపెట్టి మోసం చేశారు. టీటీడీలో జరిగిన డాలర్ల కుంభకోణం వ్యవహారానికి సంబంధించి ధర్మారెడ్డి వద్ద పీఏగా పనిచేసిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. తప్పుడు పనులు.. అపవిత్ర కార్యాలతో టీటీడీ ప్రతిష్టను ధర్మారెడ్డి మంటగలుపుతున్నారు. పవిత్రమైన తిరుమల కొండపై టీటీడీ ఈవోగా ఉండి ఢిల్లీలో ముఖ్యమంత్రి కోసం బ్రోకర్ పనులు చేస్తున్నారు. తిరుమల క్షేత్రం పవిత్రతను మంటగలిపే చర్యలకు పాల్పడుతూ, ఐదేళ్లలో ధర్మారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కలిసి టీటీడీని సర్వనాశనం చేశారు. వీటన్నింటిపై ధర్మారెడ్డి వెంటనే స్పందించాలి. తప్పు చేసింది లేనిదీ ప్రజల ముందుకొచ్చి ధర్మారెడ్డి ధైర్యంగా సమాధానం చెప్పాలని రాంప్రసాద్ డిమాండ్ చేశారు.

### దుష్ప్రచారం చేసి లబ్ధిపొందినందునే..



రమణదీక్షితులు గతంలో జగన్ ప్రలోభాలకు లొంగే పింక్ డైమండ్‌పై దుష్ప్రచారం చేసి, అది చంద్రబాబు ఇంట్లో ఉందని చెప్పారు. ఆయన చేసిన పనికి నాడు ముఖ్యమంత్రిగా ఉన్నాకూడా చంద్రబాబు ఆగ్రహించలేదు. పెద్దమనసుతో రమణ దీక్షితుల్ని వదిలేశారు. పింక్ డైమండ్‌పై దుష్ప్రచారం చేయించిన జగన్ రెడ్డి తాను ముఖ్యమంత్రి అయ్యాక దానిపై ఎందుకు విచారణ జరిపించలేదు.. ఎక్కడున్నదీ ఎందుకు తేల్చలేదు. రమణ దీక్షితుల ద్వారా దుష్ప్రచారం చేయించానని జగన్‌కు తెలుసు కాబట్టే మౌనంగా ఉన్నాడు. అదే రమణదీక్షితులు నేడు తిరుమల స్వామివారి కైంకర్యసేవల్లో జరిగే లోపాలపై నోరు తెరిచినందుకు జగన్ రెడ్డి ఆగ్రహానికి గురై, ప్రభుత్వం పెట్టిన కేసులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన అర్చకుల పదవి నుంచి తొలగించబడిన రమణ దీక్షితులు, జగన్ రెడ్డి నిర్వాకంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా మంచివారు ఎవరో.. ఎవరు ధర్మం పక్షాన ఉంటారో. .. ఎవరు హిందుధర్మాన్ని రక్షిస్తారో రమణదీక్షితులు గ్రహించాలి. గతంలో తాను పింక్ డైమండ్‌పై చేసిన ప్రచారమంతా దుష్ప్రచారమని, జగన్మోహన్ రెడ్డి చెబితేనే తప్పుచేశానని రమణదీక్షితులు ఇప్పటికైనా ఒప్పుకోవాలి. ప్రజల సమక్షంలో ఆనాడు జరిగిన వాస్తవాలు బయటపెట్టాలి. అలా నిజాలు బయటపెట్టే ధైర్యం ఆయనకు ఉందా అని రాంప్రసాద్ ప్రశ్నించారు.

### శివరాత్రి ఉత్సవాల నిర్వహణలో విఫలం

శివరాత్రి పర్వదిన ఏర్పాట్లలో, శైవాలయాల్లో జరిగే ఉత్సవాల నిర్వహణలో జగన్ సర్కార్ ఘోరంగా విఫలమైంది. గతంలో దసరా ఉత్సవాల ఏర్పాట్లలో కూడా విఫలమై, విజయవాడలో దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తుల్ని తీవ్ర ఇక్కట్లకు గురిచేశారు. నేడు అమరావతి అమరేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు నీడకోసం షామియానాలు కూడా వేయకపోవడం నిజంగా విచారకరం. తాగునీరు ఏర్పాటు చేయకపోవటం దారుణం. శివరాత్రి పండుగ గొప్ప పర్వదినమని, లక్షలాదిగా భక్తులు శివాలయాలకు తరలి వస్తారనే కనీస ఆలోచన కూడాలేని ఈ దోపిడీ ప్రభుత్వాన్ని సాగనంపితేనే రాష్ట్రం బాగుపడుతుందని బుచ్చి రామ్‌ప్రసాద్ అన్నారు.

చైతన్యరథం

### తల్లి, చెల్లిని తరిమేసిన జగన్..

# మహిళా సంక్షేమంపై మాట్లాడటమా

### పుట్టపర్తి సభలో విరుచుకుపడ్డ లోకేష్

- తండ్రిని చంపిందెవరని చెల్లి అడుగుతోంది
- జగన్ నోరు జవాబు చెప్పాలి
- మద్యనిషేధంపై మాటతప్పి మహిళలకు మోసం
- కలిసికట్టుగా పోరాడి సైకోను తరిమికొట్టాలి



పుట్టపర్తి (చైతన్యరథం): తల్లికి, చెల్లెళ్లకు తీరని అన్యాయం చేసిన జగన్‌రెడ్డి, మహిళా సంక్షేమం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. సొంత కుటుంబంలోని ఆడవారికి న్యాయం చేయలేని జగన్‌రెడ్డి ఇక రాష్ట్రంలోని మహిళలకు ఏం న్యాయం చేస్తాడని నిలదీశారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ సొంత చెల్లి కన్నీటికి కారణం జగన్ కాదా అని ప్రశ్నించారు. మీరు విడిచిన బాణం నేడు కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు వెళ్లారు? తల్లిని తరి మేసింది ఎవరు.. తల్లిని, చెల్లిని మెడపెట్టి బయటకు గెంటేసింది ఎవరు? మరో చెల్లి సునీత తన తండ్రిని చంపేసింది ఎవరు అని అడుగుతున్నారు.. జగన్‌కు దమ్ముంటే సమాధానం చెప్పాలని లోకేష్ సవాల్ విసిరారు. సొంత చెల్లిపైనా అసభ్యకర పోస్టులు పెట్టించిన వ్యక్తి, తల్లి, చెల్లికి న్యాయం చేయలేని జగన్ ప్రజలకు న్యాయం చేస్తాడా అన్నారు. ఉమ్మడి అనంతపురం ప్రజల జోషే వేరు. హిందూపురంలో మొదలైన ఊపు అలానే కొనసాగుతోంది. ఈ స్పీడ్‌కు ఫ్యాన్ మాడి మసైపోవడం ఖాయం. గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి. సత్యసాయి మందిరం ఉన్న జిల్లా అనంతపురం. సేవకు ప్రతిరూపం భగవాన్ సత్యసాయి జన్మించిన జిల్లా అనంతపురం. ధర్మవరం చీరలు కూడా చాలా ప్రఖ్యాతి గాంచాయి. మంచి చేస్తే అనంతపురం జిల్లా వాసులు ఆదరిస్తారు. తప్పుచేస్తే తాటతీస్తారు. అనంత అంటే మా కుటుంబానికి చాలా ప్రేమ. ఎన్టీఆర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రిని చేశారు. చంద్రబాబు ఈ జిల్లాను ఎంతో అభివృద్ధి చేశారు. అనంత జిల్లాను టీడీపీ హయాంలో పెద్దఎత్తున అభివృద్ధి చేశాం. కియా పరిశ్రమ ద్వారా 50వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. అనంతపురం జిల్లా అంటే మా పుట్టినిల్లు లాంటిది. ఎన్టీఆర్ ను శాసనసభకు పంపించి ముఖ్యమంత్రిని చేశారు. నందమూరి తారక రామారావు ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ కూల్చేయిస్తే ఇక్కడి నుంచే ఉద్యమం మొదలుపెట్టారు. ఆనాడు ఎంతోమంది పోరాడారని లోకేష్ అన్నారు.

## హామీలన్నీ విస్మరించిన జగన్

మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు నా నమస్కారాలు. ఎవరూ చేయని సంక్షేమం మహిళలకు చేశానని జగన్ చెబుతున్నారు. ఆస్తిలో మహిళలకు సమానహక్కు కల్పించింది అన్న ఎన్టీఆర్. జగన్ ప్రశ్నపత్రాలు దొంగలించే సమయంలో చంద్రబాబు డ్వాక్రా తీసుకువచ్చారు. జగన్ జైలులో ఉన్నప్పుడు చంద్రబాబు దీపం పథకం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తేనే ఓట్లు అడుగుతానని జగన్ మాట ఇచ్చి తప్పారు. 45 ఏళ్లకే ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు పెన్షన్ ఇస్తానని చెప్పి మాట తప్పారు. ఎంతమంది బిడ్డలు ఉన్నా అమ్మఒడి ఇస్తాననిచెప్పి మాటతప్పారు. మహిళల పేరుతో 30లక్షల ఇళ్లు కడతానని 3వేల ఇళ్లు కూడా కట్టలేదని లోకేష్ విమర్శించారు.

## మహిళల ఉన్నతవిద్యకు అండగా..

నేను పాదయాత్ర చేస్తున్నప్పుడు ప్రొఫెషనల్ కోర్సులు చేసే వారిని ఆదుకోవాలని యువత కోరారు. అది గుర్తించి నా తల్లి భువనేశ్వరమ్మ కలలకు రెక్కలు పేరుతో ప్రొఫెషనల్ కోర్సులు చేసే మహిళలు తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే వడ్డీ చెల్లించే పథకాన్ని ప్రకటించారు. బాగా చదివి ప్రయోజకులు కావాలి. మీకు తెలుగుదేశం పార్టీ అండగా నిలబడుతుందని లోకేష్ చెప్పారు.

## అన్నీ కోతలే..

జగన్‌ను చూస్తే కటింగ్, ఫిటింగ్ మాస్టర్ గుర్తుకు వస్తాడు. బల్లపైన బులుగు బటన్ నొక్కి అకౌంట్‌లో రూ.10 వేస్తాడు. తరువాత రెడ్ బటన్ నొక్కి రూ. 100లాగేస్తాడు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచి బాదుడే బాదుడు. ఆర్టీసీ ఛార్జీలు మూడుసార్లు పెంచి బాదుడే బాదుడు. ఇంటి పన్ను, చెత్తపన్ను పెంచి బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు పెంచి, క్వార్టర్ బాటిల్, ఇంటి పన్ను, చెత్తపన్ను పెంచి బాదుడే బాదుడు. ఇక జగన్ పెద్ద కటింగ్ మాస్టర్. అన్న క్యాంటీన్ కట్, పెళ్లికానుకలు కట్, పండుగ కానుకలు, స్కూల్ ఫీజురీయింబర్స్‌మెంట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. చంద్రన్న బీమా, డ్రిప్ ఇరిగేషన్ కట్. 6 లక్షల మంది వృద్ధులకు పెన్షన్ కట్. ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలోనే 100 సంక్షేమ పథకాలు కట్ చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఈ సైకో జగన్ అని లోకేష్ దుయ్యబట్టారు.

## జనం బాగుకోసమే సూపర్-6

పవనన్న, చంద్రబాబు కలిసి బాబు సూపర్-6 హామీలు ప్రకటించారు. టీడీపీ-జనసేన ఏర్పడిన ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాలు వచ్చేవరకు ప్రతి నెల రూ.3వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తాం. తల్లికి వందనం పేరుతో స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. ఇంట్లో ఇద్దరుంటే 30వేలు, ముగ్గురుంటే రూ.45వేలు ఇస్తాం. రైతులను ఆదుకునేందుకు ప్రతి ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఇక 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.15వందల చొప్పున, ఏడాదికి రూ.18వేలు, ఐదేళ్లలో రూ.90వేలు చంద్రబాబు ఇవ్వబోతున్నారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే హక్కు కూడా మన ప్రభుత్వం కల్పించబోతోందని లోకేష్ వివరించారు.

## బీసీలకు జగన్ చేసిందేమిటి?

జగన్‌కు నేను సవాల్ చేస్తున్నా.. బీసీలకు ఏం చేశారు. ఐదేళ్ల పాలనలో 300 మంది బీసీలను హత్య చేశారు. 26వేల మంది బీసీలపై దొంగ కేసులు పెట్టారు. సబ్ ప్లాన్ ద్వారా బీసీలకు రావాల్సిన రూ. 75వేల కోట్ల నిధులను దారిమళ్లించారు. బీసీల కోసం టీడీపీ తెచ్చిన 30సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. బీసీ వర్గాలకు చెందిన చంద్రయ్య, జాలయ్య, అమర్ నాథ్ గౌడ్‌ను చంపేశారు. అందుకే మేం జయహో బీసీ కార్యక్రమం చేపట్టి బీసీ డిక్లరేషన్ ప్రకటించాం. 50 ఏళ్లు నిండిన బీసీలకు నెలకు రూ.4వేలు పెన్షన్ ఇస్తాం. బీసీలకు సబ్‌ప్లాన్ కింద ఐదేళ్లలో లక్షా 50వేల కోట్లు ఖర్చుపెడతాం. స్వయం ఉపాధి కోసం ఐదేళ్లలో 10వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడతాం. ఆదరణ పథకం కింద ఐదేళ్లలో రూ.5వేలు కోట్లు ఖర్చు పెట్టి మెరుగైన పనిముట్లు అందిస్తాం. చంద్రన్న బీమా రూ.10 లక్షలు చేస్తాం. బీసీ సోదరుల ఇంట్లో పెళ్లి జరిగితే పెళ్లికానుక కింద లక్ష రూపాయలు ఇస్తాం. ఆరు నెలలకు ఒకసారి క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం బీసీలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి మారుస్తాం. వీరికి శాశ్వత కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇస్తాం. బీసీ భవనాలు పెండింగ్‌లో ఉన్నాయి. మొదటి రెండేళ్లలో ఆ పనులన్నీ పూర్తి చేస్తాం. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## టీడీపీ హయాంలోనే అభివృద్ధి

అనంతపురం జిల్లాను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ. లక్షా 30వేల మంది రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందజేశాం. హార్టికల్చర్ హబ్‌గా అనంతను అభివృద్ధి చేశాం. అరటి రైతుల ఆదాయం రెట్టింపు చేశాం. ఆనాడు ఇన్‌పుట్ సబ్సిడీ అందజేశాం. కరవు వస్తే ఒకే ఏడాది రూ.2వేల కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. రోడ్లు, బ్రిడ్జిలు, తాగు, సాగు నీటి ప్రాజెక్టులు చేపట్టింది తెలుగుదేశం ప్రభుత్వం అని లోకేష్ చెప్పారు.

## జగన్ ది దరిద్రపు పాదం

2019లో పాలిచ్చే ఆవును కాదని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. మనం రెండు నెలలు కష్టపడాలి. జగన్ ది దరిద్రపు పాదం. 30ఏళ్లలో ఎన్నడూ ఇంత కరవు లేదు.అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పట్టు రైతులకు సబ్సిడీ ఇవ్వడం లేదు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పునరుద్ధరిస్తాం. జగన్ ప్రభుత్వంలో డ్రిప్ ఇరిగేషన్, ఇన్ పుట్ సబ్సిడీ కూడా ఇవ్వడం లేదు. టీడీపీ హయాంలో 15లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగు చేస్తే నేడు 3లక్షల ఎకరాలకు పడిపోయింది. రూ. 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి మాట తప్పారు.పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూడా దక్కడం లేదు. పంటలను కొనే నాథుడే లేరు. హంద్రీ-నీవా ప్రాజెక్టు ముందుకు వెళ్లడం లేదు. హెచ్ఎల్సీ ఆధునీకరణ జరగడంలేదు. టీడీపీ హయాంలో జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తే నేడు నిలిపివేశారు.తెలుగుదేశం హయాంలో రూ.840 కోట్లతో మెగా డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని ప్రకటించాం. కానీ ఈ ప్రభుత్వం రద్దు చేసిందని లోకేష్ అన్నారు.

## అన్నింట్లోనూ ఎమ్మెల్యే దోపిడీనే

పుట్టపర్తి నియోజకవర్గం ప్రశాంతతకు నిలయం. ఇక్కడి ప్రజలు సౌమ్యులు. భగవాన్ సత్యసాయి నిలయం ఉన్న భూమి ఈ పుట్టపర్తి. ఆనాడు పల్లె రఘునాథరెడ్డి నాయకత్వంలో రూ.2752 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. ఆర్అండ్‌బీ రోడ్లకోసం రూ.204 కోట్లు ఖర్చుపెట్టాం. పంచాయతీ రోడ్లకు రూ.150 కోట్లు ఖర్చుపెట్టాం. సీసీ రోడ్లు వేశాం, 1214 టిడ్కో ఇళ్లు కట్టాం, తాగునీటి పథకాలు కట్టాం, శ్మశానాల ప్రహరీలు కట్టాం. పాలిచ్చే ఆవును కాదని తన్నే దున్నపోతు శ్రీధర్ రెడ్డిని ఎమ్మెల్యేను చేశారు. ఆయన దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కాదు.. దోపిడీగుంట శ్రీధర్‌రెడ్డి. ఇప్పుడు ఏకంగా బ్యాంకులకే టోపీ పెట్టారు. రూ.1974కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టారు. రేపో మాపో జైలుకు కూడా వెళ్తాడు. నియోజకవర్గాన్ని నాశనం చేశారు. అడ్డగోలుగా అవినీతి చేశారు. సీఎంతో పోటీపడి ఇల్లు కట్టాడు. ఒక వ్యక్తి కోసం ఇంతపెద్ద ఇల్లా? అహర్నిశలు ఇక్కడ ఉండే వ్యక్తి పల్లె రఘునాథరెడ్డి. ఎంతో క్రమశిక్షణతో పనిచేశారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే మట్టిని అమ్ముకుంటాడు, భూములు కబ్జా చేస్తాడు. ఎవరైనా లే అవుట్ వేయాలంటే ఇబ్బంది పెడతాడు. పుట్టిపర్తికి వచ్చాడంటే భూములు లేపేయాలనే ఆలోచనే. వాళ్లే సమస్యలు సృష్టించి వాళ్లే పరిష్కరిస్తారు. వాటా తీసుకుంటారు. చివరకు రేషన్ బియ్యం కూడా వదలడంలేదు. మనం అప్రమత్తంగా ఉండాలని లోకేష్ హెచ్చరించారు.

## మాట తప్పిన జగన్

జగన్ అనేక హామీలు ఇచ్చాడు. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తానని చెప్పి మాట తప్పారు. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేశారు. మారెళ్ల రిజర్వాయర్ పనులు మనం పూర్తిచేస్తే కాలువలు తవ్వుతామని చెప్పి మడమ తిప్పారు. టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపిస్తే పరిశ్రమలు తీసుకువచ్చి స్థానికులకే ఉద్యోగాలు ఇస్తాం. ఏపీఐఐసీ పార్క్ ఉంది. అసెంబుల్డ్ పరిశ్రమలు తీసుకువస్తాం. ప్రతి ఇంటికి నీటి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. రెండేళ్లలోనే ఆ పని చేస్తాం. 193చెరువులు నింపుతాం. రింగ్ రోడ్డు, చెరువు నిర్వాసితులను ఆదుకోవడంతోపాటు వంద రోజుల్లో టిడ్కో ఇళ్లను పూర్తిచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## కలిసికట్టుగా పోరాడాలి

మేం ఏనాడూ తప్పు చేయలేదు. చంద్రబాబును అక్రమంగా 53రోజుల పాటు జైలులో నిర్బంధించారు. మొదట రూ.3వేల కోట్ల అవినీతి అన్నారు, తర్వాత 270కోట్లన్నారు, చివరికి రూ.27 కోట్లని అంటున్నారు. ఇదేం ఛార్జిషీట్ అని జడ్జి బయట పడేశారు. ఆనాడు చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేస్తే నాకు మొదట ఫోన్ చేసిన వ్యక్తి పవనన్న. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని చెప్పారు. ఆయన ప్రత్యేక విమానంలో రావాలనుకుంటే పర్మిషన్ క్యాన్సిల్ చేశారు, రోడ్డు మార్గంలో వస్తుంటే బోర్డర్‌లో 3గంటలు అడ్డుకున్నారు. అందుకే టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేసి ఈ సైకోను తరిమికొట్టాలని పవన్ నిర్ణయించుకున్నారు. అందుకే హలో ఏపీ.. బైబై వైసీపీ నినాదం ఇచ్చారు.

టీడీపీ-జనసేన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటీఎం బ్యాచ్ కుట్రలు చేస్తారు. అప్రమత్తంగా ఉండి కలిసికట్టుగా పోరాడాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

## వడ్డీతో సహా చెల్లిస్తాం

బాబు సూపర్-6 హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. టీడీపీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లిన వారికి ఉత్తమ కార్యకర్తల అవార్డులు ఇస్తున్నాము. పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం. అలాంటి వారికి నామినేటెడ్ పోస్టులు ఇస్తాం. ఇక కొద్ది రోజుల సమయమే ఉంది ఈ ప్రభుత్వానికి. సమయం లేదు మిత్రమా అన్న.. బాలయ్య బాబు డైలాగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి. ఎన్టీఆర్ దేవుడు, చంద్రబాబు రాముడు.. వైకాపాకు ఈ లోకేష్ మూర్ఖుడు. టీడీపీ కేడర్ ను ఇబ్బంది పెట్టిన వారికి ఎన్నికల తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తామని లోకేష్ హెచ్చరించారు. కాగా సభ అనంతరం రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడం, బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై క్యాడర్‌కు లోకేష్ దిశానిర్దేశం చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

# జగన్ ఓ బిల్డప్ బాబాయ్

- ప్రతిసభలోనూ బాబు నామస్మరణే
- జగన్ చెడ్డీలు వేసుకునే రోజుల్లోనే అభివృద్ధిని పరిచయం చేసిన చంద్రన్న
- బహిరంగ చర్చకు సిద్ధం
- కదిరి సభలో లోకేష్



కదిరి (చైతన్యరథం): జగన్‌ను చూస్తే బిల్డప్ బాబాయి గుర్తుకువస్తున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవాచేశారు. ఎవరైనా ముఖ్య మంత్రి సభకు వెళ్తే.. ఐదేళ్లలో ఏం చేశాడో చెప్పుకుంటారు.. కానీ జగన్ మాత్రం ప్రతిచోటా చంద్రబాబు జపం చేస్తున్నారని దుయ్యబట్టారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ రాత్రి పూట కూడా చంద్రబాబు, పవన్ నామస్మరణ తప్ప జగన్‌కు వేరే పని ఉండటం లేదన్నారు. మోసానికి ప్యాంట్, షర్ట్ వేస్తే జగన్ గుర్తుకువస్తాడు. జగన్‌ను చూస్తే గుర్తుకువచ్చేది కోడికత్తి, బాబాయి గొడ్డలిపోటు, తల్లి, చెల్లి గెంటివేత. జగన్ చెడ్డీలు వేసుకునే రోజుల్లోనే ఏపీకి అభివృద్ధిని పరిచయం చేసిన నాయకుడు చంద్రబాబు. అప్పట్లో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు. 2014-19 మధ్య అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుది. హీరో మోటార్స్, హెచ్‌సీఎల్ లాంటి అనేక కంపెనీలను తీసుకువచ్చారు. జగన్ కు ఇష్టమైన చంచల్ గూడ జైలును కూడా అభివృద్ధి చేసిన వ్యక్తి చంద్రబాబు. అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు సిద్ధమా. టైం, డేట్ ఫిక్స్ చేస్తే అభివృద్ధి, సంక్షేమంపై జగన్‌తో చర్చకు నేను సిద్ధం. విజయసాయిరెడ్డిని, సాక్షి,సజ్జలను పంపిస్తానంటే కుదరదు.

## గుండెల్లో పెట్టుకుంటాం

టీడీపీ బలం కార్యకర్తలు. నాయకులు వెళ్లినా కార్యకర్తలు అండగా నిలబడ్డారు. వైకాపా కార్యకర్తలకు ఉత్సాహం కావాలంటే బూమ్ బూమ్ కావాలి కానీ... మనకు చంద్రన్న రా.. కదలి రా అంటే చాలు. కార్యకర్తల సంక్షేమం కోసం 2014లో నిధి ఏర్పాటు చేశాం. ప్రమాదవశాత్తు చనిపోయిన కార్య కర్తల కుటుంబాలకు రూ.2 లక్షలు ఇచ్చాం. ఇప్పటివరకు 100 కోట్లు ఖర్చు చేశాం. ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని ఆదుకుంటామని లోకేష్ అన్నారు.

2019నుంచి మనపై అనేక దొంగకేసులు పెట్టారు. నాపై 22కేసులు పెట్టారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసులు పెట్టారు. అయినా తగ్గేదే లేదు. రెండు నెలల్లో మన ప్రభుత్వం వస్తుంది. అక్రమ కేసులు తీసేస్తాం. చట్టాలు ఉల్లంఘించిన అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో ఉన్నాయి. వైకాపా నేతలపేర్లు కూడా ఉన్నాయి. రెడ్‌బుక్ విషయం సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. నాపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలంటున్నారు. దమ్ముంటే నేను పుట్టపర్తిలో ఉన్నా.. రా. నేను పరదాలు కట్టుకుని తిరగడం లేదని లోకేష్ అన్నారు.

## కదిరి జోష్ వేరు

కదిరి నియోజకవర్గాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటా. ఇక్కడ పాదయాత్ర చేసినపుడు ఓ తాత నా చేయి పట్టుకుని వదల్లేదు. మీ అందరి ఆశీస్సులతో 3132కి.మీ పాదయాత్ర చేశా. కదిరిలో నేను సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నా. కదిరి ప్రజల జోష్ వేరు. లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉన్న పుణ్యభూమి ఈ కదిరి. మన హయాంలో 1200 కోట్లతో చాంద్ బాషా, కందికుంట ప్రసాద్ కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. షాదీ మహల్, కమ్యూనిటీ భవనాలు, ఇండోర్ స్టేడియం కట్టాం. ఇక్కడే ఉర్దూ యూనివర్సిటీ కూడా శాంక్షన్ చేసింది మన ప్రభుత్వం. డ్యాంలు కట్టాం, బస్టాండ్ కట్టాం, సీసీ, బీటీ రోడ్లు, సాగు, తాగునీటి ప్రాజెక్టులు కట్టాం. జగన్ పాదయాత్రలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుచేస్తామని చెప్పి చేయలేదు, ఎంఎస్ఎంఈ పరిశ్రమలు తీసుకువస్తామన్నారు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదు. ఏకంగా ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా చేస్తామని చెప్పి మోసంచేశారని లోకేష్ విమర్శించారు.

## అవినీతిలో మేటి ఎమ్మెల్యే

ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఏనాడైనా పెండింగ్ పనుల కోసం పోరాడారా అని అడుగుతున్నా. ఎమ్మెల్యే అవినీతిలో సిద్ధహస్తులు. పుట్టపర్తి ఎమ్మెల్యే అవినీతితో ఇతను కూడా పోటీ పడుతున్నాడు. సోలార్ పార్క్ లో పనిచేస్తున్న అనేక ఏజెన్సీల నుంచి రూ. 8 కోట్లు వసూలు చేశాడు. అభివృద్ధి పనులు జరగాలంటే ఆయన కంపెనీలకే కాంట్రాక్టులు ఇవ్వాలి. రింగ్ రోడ్డు పనులు పూర్తిచేయకుండా డబ్బులు విత్ డ్రా చేస్తున్నారు. కదిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో కూడా డబ్బులు కాజేసిన వ్యక్తి ఈ ఎమ్మెల్యే. దేవుడితో పెట్టుకున్నావ్... నీ పని గోవిందా గోవిందా. రెండు నెలలు ఓపిక పడితే ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపిస్తారు. తెలుగుదేశం-జనసేన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

## ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

అధికారంలోకి వచ్చాక పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ నుంచి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. వేరుశనగ, టమోటా రైతులను ఆదుకుంటాం. పాత మద్యం విధానం తీసుకువస్తాం. షాపులు తగ్గిస్తాం. ప్రజలను మద్యానికి బానిస కాకుండా చేస్తాం. ఉపాధి కోసం గల్ఫ్, ఇతర దేశాలకు వెళ్లే వారికి శిక్షణ ఇస్తాం. మన రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పిస్తాం. నియోజకవర్గానికి ఎంఎస్ఎంఈ పరిశ్రమలు తీసుకువస్తాం. మన ప్రభుత్వంలో వంద రోజుల్లో టిడ్కో ఇళ్లు పూర్తిచేసి గృహప్రవేశాలు చేసుకుందాం. కుళాయిల ద్వారా సురక్షితమైన తాగునీరు ప్రతి గడపకు అందిసామని లోకేష్ హామీ ఇచ్చారు.

కాగా సభ అనంతరం రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడం, బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై క్యాడర్‌కు లోకేష్ దిశానిర్దేశం చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలకు ప్రశంసపత్రాలు అందజేశారు.










# ప్రశాంతి నిలయాన్ని సందర్శించిన యువనేత లోకేష్

- సత్యసాయి సంస్థల సేవలను వివరించిన ప్రతినిధులు
- సేవా కార్యక్రమాల విస్తరణకు సహకరిస్తామన్న యువనేత







పుట్టపర్తి (చైతన్యరథం): మహా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని యువనేత నారా లోకేష్ శుక్రవారం ఉదయం సందర్శించారు. ప్రశాంతి నిలయంలోని కుల్వంత్ హాలులో భగవాన్ సత్యసాయి బాబా సన్నిధిలో ప్రతిష్ఠించిన సాయీశ్వర లింగం వద్ద శివరాత్రి సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో యువనేత పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా సత్యసాయి సంస్థ ప్రతినిధులు... నారా లోకేష్ కు సాదరంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా సత్యసాయి సంస్థ అధ్వర్యాన కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను సంస్థ ప్రతినిధులు యువనేతకు వివరిస్తూ... ప్రపంచవ్యాప్తంగా 130 దేశాల్లో 1200కు పైగా కేంద్రాల ద్వారా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. ఆయా దేశాలనుంచి ప్రతిఏటా లక్షలాది భక్తులు ప్రశాంతి నిలయాన్ని సందర్శిస్తూ బాబావారి అనుగ్రహం పొందుతున్నారు. సత్యసాయి మంచినీటి ప్రాజెక్టు ద్వారా అనంతపురం జిల్లాతోపాటు ఉభయ గోదావరి జిల్లాల్లోని 1500కు పైగా మారుమూల గ్రామాలకు తాగునీరు అందిస్తున్నాం. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయ్యర్ మెడికల్ సైన్సెస్, బెంగళూరు వైట్‌ఫీల్డ్ లోని సత్యసాయి జనరల్ హాస్పిటల్ ద్వారా లక్షలాదిమందికి ఉచిత వైద్యం అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు.

యువనేత లోకేష్ మాట్లాడుతూ... సత్యసాయి బాబా ద్వారా స్ఫూర్తి పొందిన తాము ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. రాబోయే ప్రజాప్రభుత్వంలో సత్యసాయి సంస్థలు అందించే సేవలను మరింత విస్తృతం చేయడానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని లోకేష్ పేర్కొన్నారు.

ఇలాఉంటే పరమ పవిత్రమైన పర్వదినం మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్ష, జాగరణ, ప్రత్యేకపూజలు, శివనామస్మరణలతో అందరికీ శివయ్య అనుగ్రహం కలగాలని కోరుకున్నారు.

## జగన్ పాలనలో అన్ని వర్గాలకూ ఇబ్బందులే

**- పుట్టపర్తి టీడీపీ ఇన్‌ఛార్జి పల్లె రఘునాథరెడ్డి**



పుట్టపర్తి (చైతన్యరథం): ఐదేళ్ల విధ్వంసక పాలనలో ప్రజలకు నరకం చూపిన నరకాసురుడు జగన్ అని పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో శుక్రవారం జరిగిన యువనేత శంఖారావం సభలో పల్లె మాట్లాడుతూ జగన్ రాక్షసపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు ఏ వర్గమూ ఆనందంగా లేరని విమర్శించారు. ఈ ముఖ్యమంత్రి ఒక పెద్దశాడిస్ట్, ఇటువంటి వ్యక్తిని ప్రపంచంలో ఎక్కడా చూడలేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీలపై వేలాది అక్రమ కేసులు పెట్టారు. దోపిడీలతో అరాచకపాలన సాగిస్తున్నారు. నాపై కూడా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం కేసుపెట్టారు. ఒక్క రాజధాని కట్టలేని దద్దమ్మ 3 రాజధానులు కడతానంటే నమ్మడానికి జనం చెవిలో పూలు ఉన్నాయా? ఒక్కసారి గెలిపిస్తే పన్నుమీద పన్నులు వేస్తూ ప్రజల జీవితాలను అతలాకుతలం చేశారు. మహిళలకు సంబంధించిన రూ. 2500 కోట్లు అభయహస్తం నిధులు మాయం చేశారు. ఉద్యోగుల పీఎఫ్ నిధులు కూడా కొట్టేశారు, ఈ సీఎంను ఏమనాలి? మీ బిడ్డనంటూనే 120 సంక్షేమ పథకాలు రద్దుచేశాడు. తల్లి, చెల్లికి న్యాయం చేయనివాడు ప్రజలకేం న్యాయం చేస్తాడు? జగన్ నిజం చెబితే ఆయన తల వెయ్యి ఒక్కలవుతుందని శాపం ఉంది, అందుకే ఒక్క మాట కూడా నిజం చెప్పడు. పాలన చేతకాని జగన్ కి పొరపాటున రాష్ట్రప్రభుత్వ పగ్గాలు ఇచ్చాం, దీంతో రాష్ట్రంలో 50ఏళ్లు వెనక్కి పోయింది. గత ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అయిఉంటే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెంది ఉండేది.ఓడినా, గెలిచినా 20ఏళ్లుగా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ప్రజలకు సేవలందిస్తున్నా. అనంతపురం జిల్లాకు కియా, హంద్రీనీవా అనే రెండు వరాలను చంద్రబాబు ఇచ్చారు. ఇక్కడ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అవినీతి అనకొండగా మారారు, బ్యాంకులకు రూ.1670 కోట్లు టోకరా వేసిన వ్యక్తి ప్రజలకు ఏం సేవలందిస్తారు? ప్రశాంతంగా ఉండే పుట్టపర్తిని మాఫియారాజ్ గా మార్చిన స్థానిక ఎమ్మెల్యేకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. మన ప్రభుత్వం వచ్చాక పుట్టపర్తిని టూరిజం సెంటర్ గా అభివృద్ధి చేయాలి. పరిశ్రమలు తెచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని పల్లె విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబు-పవన్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం

**- పుట్టపర్తి జనసేన సమన్వయకర్త చంద్రశేఖర్**



పుట్టపర్తి (చైతన్యరథం): యువనేత లోకేష్ చిన్నవయసులోనే మంత్రిగా రాష్ట్రానికి ఎంతో సేవ చేశారని పుట్టపర్తి జనసేన సమన్వయకర్త చంద్రశేఖర్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో శుక్రవారం జరిగిన యువనేత లోకేష్ శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీకి మారుపేరైన చంద్రబాబు అరెస్టుతో చలించిన మా అధినేత పవన్ కళ్యాణ్ రాజమండ్రి వెళ్లి అండగా నిలిచారన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబు-పవన్ నాయకత్వంతోనే సాధ్యం. గత అయిదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధి చెందలేదు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నిర్లక్ష్యంతో ఆమడగూరు, నల్లమడ, ఒడిసీ మండలాల్లో ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. మా ప్రాంతాన్ని ప్రత్యేక ప్రాజెక్టుగా తీసుకొని అభివృద్ధి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. పుట్టపర్తిలో ఎవరిని అభ్యర్థిగా నిలిపినా భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామని చంద్రశేఖర్ అన్నారు.

## ప్రజల్లో చైతన్యం తెస్తున్న లోకేష్

**- కదిరి టీడీపీ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్**



కదిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నేత లోకేష్ శంఖారావంతో ప్రజల్లో చైతన్యం తెస్తున్నారని కదిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో శుక్రవారం జరిగిన లోకేష్ శంఖారావం సభలో కందికుంట మాట్లాడుతూ గత 58నెలలుగా టీడీపీ కార్యకర్తలు చూపించిన పోరాట పటిమ అనిర్వచనీయమన్నారు. ఈరోజు నిఖార్సయిన కార్యకర్తలు మాత్రమే టీడీపీలో ఉన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు, లోకేష్, భువనేశ్వరమ్మ ఈరోజు అవిశ్రాంతంగా పోరాడుతున్నారు. కియా పరిశ్రమ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, హంద్రీనీవా ద్వారా సాగు, తాగునీరు అందించిన విజనరీ మన అధినేత చంద్రబాబునాయుడు. అనంతపురం జిల్లా ప్రజల జీవితాల్లో పెద్దఎత్తున మార్పు తెచ్చిన దార్శనికుడు చంద్రబాబునాయుడు. జగన్ అరాచకపాలనలో మహిళలు సైతం లాఠీదెబ్బలు తిన్నారు, మా నియోజకవర్గంలో చాలామందిపై 30కి పైగా కేసులు ఉన్నాయి. కార్యకర్తల సంక్షేమాన్ని కాంక్షించే లోకేషన్న నేతృత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాం. టీడీపీ-జనసేన కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోవాలని కందికుంట పిలుపు ఇచ్చారు.

## యుద్ధానికి మేము సిద్ధం

**- కదిరి జనసేన సమన్వయకర్త భైరవ ప్రసాద్**



కదిరి (చైతన్యరథం): ఎక్కడ చూసినా జగన్‌రెడ్డి సిద్ధం సిద్ధం అంటున్నారు.. మేం కూడా మీతో యుద్ధానికి సిద్ధం అని కదిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త భైరం ప్రసాద్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో శుక్రవారం జరిగిన లోకేష్ శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ పక్కనే ఉన్న జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల లోనే జగనన్న కాలనీలు పూర్తికాని పరిస్థితి ఉందని విమర్శించారు. జగనన్న కాలనీల్లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవని మా పరిశీలనలో తేలింది. కదిరి నియోజకవర్గంలో సరైన రోడ్లు లేవు, డ్రైనేజీ వ్యవస్థ కూడా లేదు. రాయచోటి మార్గంలో అంతా తవ్వేసిన పరిస్థితి ఉంది. కదిరి నియోజకవర్గంలో లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఇంతవరకు కోనేరును బాగుచేయలేదు. లక్షకు పైగా జనాభా కదిరిలో ఉంది. ఇంతవరకు హిందూ శ్మశాన వాటిక లేదు. టీడీపీ-జనసేన ప్రభుత్వంలో ఈ సమస్యలన్నీ పరిష్కరించి అభివృద్ధి బాటలో నడిపించాలని ఆయన కోరారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### సంక్షేమ బాకా!

ఊరూ వాడా ఊకదంపుడు సంక్షేమ బాకా ఊదించుకుంటున్న వైసీపీ -వాలంటీర్ వ్యవస్థతో మరోసారి రాష్ట్ర ప్రజల చెవుల్లోని తుప్పు వదిలించే సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందట. ఆ ఊకదంపుడు బాకా పేరు -'గడపగడపకూ సంక్షేమం'. దాన్ని ఊదాల్సిన పరివారం -వాలంటీర్లు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న వాలంటీర్లు సంక్షేమ కరపత్రాలతో పార్టీ సేవకులుగా గడపగడపలో ప్రత్యక్షం కానున్నారు. మార్చి 10 తరువాత.. ఎక్షణాన్నైనా 'కోడ్' కూత వినిపించే అవకాశముందన్నది రాజకీయపక్షాల అంచనా. ఈలోగానే ఇల్లు చక్కబెట్టడానికి.. ముఖ్యమంత్రి పరివారం నిర్వహిస్తున్న అతి ముఖ్యమైన కార్యక్రమమే ఇది. కోడ్ అమల్లోకి రాకమునుపే.. కనీసం కోటిన్నర కుటుంబాలకు రెండు పేజీల సంక్షేమ కరపత్ర సారాంశాన్ని బుర్రల్లోకి ఎక్కించే బృహత్తర కార్యక్రమానికి తెరలేచింది. అంటే -ప్రజల ఇళ్ల ముంగిటకెళ్లి లేఖలందిస్తూ బాకా ఊదుతారన్న మాట. మూడు రోజులపాటు రాష్ట్రం మొత్తం జగన్ భజనతో మార్మోగడం ఖాయం. ఐదేళ్ల కాలంలో -రాష్ట్ర విధ్వంసాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించి.. సంక్షేమం సాకుతో జనం నెత్తిన కరాళనృత్యమే చేసింది వైసీపీ. ఆగ్రహంతోవున్న వివిధ వర్గాలను ప్రసన్నం చేసుకోడానికి పెండింగ్ క్లియరెన్సుల బటన్ నొక్కుతున్న జగన్.. జనంతో గడప బేరానికి వాలంటీర్ పరివారాన్ని పురమాయించినట్టే కనిపిస్తోంది. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఉన్న గీతను చెరిపేసి -వాలంటీర్ వ్యవస్థను నిస్సిగ్గుగా వాడేస్తున్న జగన్.. చివరి ప్రయత్నానికీ వారినే ప్రయోగిస్తున్నాడు. నిజానికి -ఈ బృహత్తర కార్యక్రమం కోసమే వాలంటీర్ల మెదళ్లను కొద్దిరోజుల ముందునుంచే ట్యూన్ చేస్తూ వచ్చారు. వాలంటీర్లకు 'వందనం' సమర్పించారు. వాలంటీర్లకు బహుమతులు సమర్పించుకున్నారు. అధికారంలోకి వస్తే.. ఆపై అందించబోయే కానుకలపైనా ప్రామిస్‌లు చేశారు. గడచిన పదిహేను రోజుల ప్రహసనంతో -వాలంటీర్లు సుశిక్షితులైన 'సిద్ధం' సైనికుల్లా తయారయ్యారు. వైసీపీ నియంత్రణలోవున్న వాలంటీర్ల బుర్రలకు సంకేతాలు అందాలేగానీ -వాళ్లు ఏం చేయడానికైనా 'సిద్ధం'!

ఎన్నికలు దగ్గరపడటంతో ప్రజల్ని మభ్యపెట్టేందుకు వైకాపా వేస్తోన్న వ్యూహాత్మక అడుగుల్లో -గడపగడపకు సంక్షేమ కరపత్రం కీలకం కాకపోదు. సంపూర్ణ అబద్ధాలతో రూపొందించిన లేఖను -జనం గడపలో పెట్టి.. వైసీపీకి అనుకూలంగా ఆ కుటుంబం మెదళ్లను ట్యూన్ చేయడం వాలంటీర్ విధి. ఏయే అంశాలు జగన్‌కు బూమరాంగ్ అయ్యాయో.. వాటినే అనుకూలాంశాలుగా లేఖలో పొందుపర్చారు. అందులో ప్రధానంగా -హామీలు. మేనిఫెస్టోలో 129 హామీలిస్తే 128 నెరవేర్చినట్టు లేఖలో పేర్కొన్నారు. 99 శాతం వాగ్దానాలు అమలైనట్టు అచ్చేయించుకున్నారు. మద్య నిషేధం, సీపీఎస్ రద్దు, మండలానికో వృద్ధాశ్రమం, 25 లక్షల ఇళ్ల నిర్మాణం, యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు.. ఈ హామీలను లేఖలో ఎక్కడా ప్రస్తావించకపోవడం -పెద్ద జగన్మాయ! పైగా -లేఖలో ఒకవైపు విద్య, వైద్యం, వ్యవసాయంలో అప్రతిహత ప్రగతి సాధకుడిగా జగన్‌ను చూపించారు. రెండోవైపు -అన్ని రకాలుగా ఐదేళ్ల కాలంలో ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి అందించారో అసంబద్ధ లెక్కలు చూపించారు. అడుక్కుతినే ఆలోచనల్లో వైసీపీకి ఓ లెక్కుంటుంది. అబద్ధాల ఇలకాలో పెరిగిన వాలంటీర్లు -గడప ముందు సంక్షేమ బాకా ఊదకుండానే ఊదినట్టు చెప్పేస్తే? అలాంటి అనుమానాలు జగన్ అండ్ కో-కు కామన్‌గా వచ్చేదే కనుక.. నిర్ధారణ కోసం ఓ నియమాన్ని పెట్టారు. అదేంటంటే -లేఖ అందుకున్న కుటుంబం దాన్ని ధ్రువీకరిస్తూ 'యాప్'లో వేలెట్టాలి. ఫింగర్ ప్రింట్ ఇవ్వాలి. దీంతోపాటు వాలంటీర్ నెత్తిన మరో కార్యక్రమాన్నీ రుద్దారు. అది -మేదరమెట్లలో 10న నిర్వహించే 'సిద్ధం' సభకు జనసమీకరణ కార్యం. దీనికోసం ఇప్పటికే సిద్ధం సభ నిర్వహించే సమీప పరగణాల్లో 'నేను -నా బూత్' కార్యక్రమాలు నిర్వహించారు. ఓటర్ల జాబితాను పరిశీలించి, వారి పరిధిలో ఉండే ఓటర్లతో ఎన్నికల్లోనూ వైకాపాకు ఓట్లు వేయించాల్సిన బాధ్యత వాలంటీర్లదేనట. వాలంటీర్ల పరివారంపై ఎన్నికల కమిషన్ కన్నెర్ర చేస్తే ఇబ్బందులు తలెత్తకుండా -వైసీపీ టీచర్లనూ దువ్వుతోంది. చిత్తూరు జిల్లాలో మంత్రి రోజా తన నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమానికి టీచర్లను ఆహ్వానించటం, బహుమతులు అందచేయడం -అనుమానాలకు తావిచ్చేదే. వైసీపీ నేతలిచ్చే ఆహ్వానాలను మన్నించి విందు వినోదాలకు హాజరుకాకపోయినా, తాయిలాలు తీసుకోకపోయినా చర్యలు తప్పవంటూ ఉన్నతాధికారుల నుంచి బెదిరింపులు వస్తుండటంతో టీచర్లు నోరెత్తలేకపోతున్నారు. ఇక -ఎన్నికల విధులకు వాలంటీర్లను దూరంగా ఉంచాలని కోరుతూ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యాలు ఎన్ని పడుతున్నా.. వైసీపీ బరితెగింపు ఎక్కడా ఆగడం లేదు. తన దుర్మార్గాల కోసం వ్యవస్థలను నిస్సిగ్గుగా వాడేస్తున్న జగన్‌కు బుద్ధిచెప్పగలిగే ఒకే ఒక వ్యవస్థ -ప్రజావ్యవస్థ.

## మాటకు మాట

**కాపు సోదరులు రాజకీయంగా ఎంత దగా పడుతున్నారో వారికే తెలియాలి: పోసాని**



కా.మే: వామ్మో.. ఎన్ని 'కలలు' బానుకి నిద్రాభంగం కలిగించినట్టున్నాయ్. మళ్లీ గురక పెట్టేవరకూ మమ్మల్ని సంపుతావా బాసూ..

**పో: చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణలను పవన్ తిట్టడంతో కాపులు నమ్మారు...**

కా.మే: ఏం మాట్లాడుతున్నావ్ రాజా.. నువ్వన్నదే నిజమైతే.. ఈపాటికి అంబటి రాంబాబు, పేర్ని నాని, కురసాల కన్నబాబులాంటోళ్లంతా ఈపాటికి పవన్ తోకల్లా తిరుగుతుండాలిగా.. అక్కడే ఉన్నారెందుకూ..?

**పో: పార్టీ పెట్టాను సీఎం అవుతానని పవన్ అన్నాడు.**

కా.మే: అవ్వలేదని ఆనందపడుతున్నావా? ఇంకా కాలేదని బాధ పడుతున్నావా? ఏంటో నువ్వూ నీ సినిమా డైలాగులూ..

**పో: కాపులు అంత నమ్మిన వేళ చివరికి చంద్రబాబుకి సపోర్ట్ చేయాలని నాకు అంత సీన్ లేదని పవన్ చెప్పున్నాడు.**

కా.మే: వైసీపీ చెమ్చాగాళ్లు ఎన్ని రాళ్లేసినా.. తెలుగు-జన బంధాన్ని తెంపలేరు బాసూ..!

# వైసీపీ ఓ పెద్ద కళంకిత!

**ఓటమి భయంతోనే విపక్షంపై నిందల కుట్రలు**

**పాత ప్రతిపాదనలకు కొత్త నిర్వచనాలు చెప్తున్నారు**

**జగన్ గుట్టు జనానికి తెలిసిపోయింది...**

**అర్థరహిత ఆరోపణలను జనం నమ్మేస్థితిలో లేరు**

**టీడీపీ అధికార ప్రతినిధి ఆనం ఆగ్రహం**



అమరావతి (చైతన్యరథం): తిమ్మిని బమ్మి, బమ్మిని తిమ్మి చేయడంలో వైకాపా నేతలు సిద్ధహస్తులు.. ఐదేళ్లు అధికారం వెలాయించి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన జగన్ అండ్ కో.. వైసీపీ ఏలుబడిలో రాష్ట్రం వెలిగిపోతున్నట్టు నమ్మిస్తున్నారు.. రాష్ట్రాన్ని దోచుకున్న వైనాలు, కుంభకోణాలు రోజుకొక్కటిగా బయటపడుతుంటే తట్టుకోలేక ప్రతిపక్షంపై బురదజల్లే ప్రయత్నాలకు ఒడిగడుతోందని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి విమర్శించారు. ఎప్పుడో రెండున్నర దశాబ్దాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలోని తెలుగుదేశం పాలనలో క్రీడాభివృద్ధికి రూపొందించిన ఒక ప్రతిపాదనకు మసిపూసి.. అదేదో అంతర్జాతీయ కుంభకోణమన్నట్టు నీలి మీడియాలో ప్రచారానికి దిగడం వైసీపీ చిల్లర చేష్టలకు అద్దం పడుతోందని ఒక ప్రకటనలో రమణారెడ్డి ధ్వజమెత్తారు. ఉదాత్తమైన ఆ క్రీడా ప్రతిపాదనా సారాంశం వైసీపీ మట్టిబుర్రలకు అర్థంకాకపోవడంతో కుట్రలు, కుతంత్రాలతో నిండిన వాళ్ల మానసిక స్థితిని విపక్షానికి అంటగట్టే ప్రయత్నం చేయడం విడ్డూరం. '20 ఏళ్ల క్రితమే చంద్రబాబు మహా దోపిడీకి పాల్పడ్డారంటూ..' నీలిమీడియాలో అర్థంపర్థంలేని ఆరోపణలు చేస్తోంది. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు, ప్రపంచశ్రేణి స్టేడియంల నిర్మాణ ఉద్దేశంతో రెండున్నర దశాబ్దాల క్రితం తెలుగుదేశం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికకు తప్పుడు నిర్వచనాలు, కల్పితాలతో.. చంద్రబాబుకు కళంకం అంటగట్టాలని చూస్తోంది. కోడిగుడ్డుమీద ఈకలు పీకుతూ నీలిమీడియా లేవనెత్తుతున్న అనుమానాలకు రమణారెడ్డి సమాధానాలు ఇచ్చారు.

**ఆరోపణ:** క్రీడా ప్రణాళికపై అడ్రస్ లేని కంపెనీతో సంప్రదింపులు జరిపారు..

**వాస్తవం:** అంతర్జాతీయ స్థాయిలో స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్‌ను హైదరాబాద్‌కు తీసుకురావాలన్నదే ఆనాటి ప్రభుత్వ లక్ష్యం. ఐఎంజీ సంస్థను అడ్రస్‌లేని కంపెనీ అని చెప్పడం.. మీ మట్టిబుర్ర తెలివి తేటలు బయటపెట్టుకున్నట్టే. ఐఎంజీ ఒక అంతర్జాతీయ సంస్థ. ప్రపంచస్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలకు ఐఎంజీ ఒక పర్యాయపదం. దీనికి ప్రపంచవ్యాప్తంగా కార్యాలయాలు, స్పోర్ట్స్ అకాడమీలు, విహార కేంద్రాలు ఉన్నాయి. 33 దేశాలలో 85 కార్యాలయాలు సంస్థ పరిధిలో పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లో క్రీడలకు ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనకు 400 ఎకరాలలో విశాలమైన భవన సముదాయాన్ని నిర్మించాలని ఐఎంజీ భారత్ సంకల్పించింది. ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన ఆర్థిక వనరులను ఈస్ట్ ఈక్విటీ రుణ సదుపాయం ద్వారా సమీకరించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేసింది. దాదాపు రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టేందుకూ సంస్థ అంగీకరించింది. పైగా అంత పెద్ద సంస్థకూ భూములను అభివృద్ధిపర్చే హక్కు మాత్రమే కల్పించారు తప్ప, విక్రయించే అధికారం బదలాయించ లేదు. భూములు ధారాదత్తమైపోయినట్టు కపట కథనంలో పేర్కొనడం సిగ్గుచేటు. ఇందులో ఏదో ప్రయోజనం ఉందని చేసే ఆరోపణలు.. మీ దురుద్దేశం, కుటిల బుద్ధిని బయటపెట్టేవే.

**ఆరోపణ:** నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారు.

**వాస్తవం:** నిబంధనల ఉల్లంఘన అన్నది అక్కసుతో చేసిన ఆరోపణ. 2004లో ప్రభుత్వం మారిన తరు వాత ప్రాజెక్టులో అక్రమాలు చోటుచేసుకున్నా యంటూ కాంగ్రెస్ నేత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఏసీబీ కోర్టులో కేసు వేశారు.

'ఈ కేసులో అవినీతి జరిగిందనడానికి ఆధారాలు లేవు. ఇక ఒప్పందం రద్దు మాపరిధిలోకి రాదు' అంటూ ఏసీబీ కోర్టు కేసు డిస్మిస్ చేసింది. తరువాత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి హైకోర్టులో కేసు వేస్తే 2004లో తీర్పు చెప్పి డిస్మిస్ చేసింది. 'ఒలింపిక్ స్థాయి క్రీడా సదుపాయాల కోసం భూమి కేటా యించడంలో పబ్లిక్ ఇంటరెస్ట్ లేదని చెప్పడం సరికాదు. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో రూ.700 కోట్ల పెట్టుబడులు పెట్టి స్టేడియంలు కట్టవలసిన బాధ్యత ఐఎంజిపై ఉంది. ఈ కేసులో అవినీతి, కుట్ర, మోసం అనేవాటికి ఎలాంటి ఆధారాలు లేవు'' అని హైకోర్టు విస్పష్టంగా పేర్కొంది.

**ఆరోపణ:** నాలుగు రోజుల్లో పని కానిచ్చేశారు?

**వాస్తవం:** పూర్తిగా సత్యదూరం. ఐఎంజీతో 2003 జూలైలో సంప్రదింపులు మొదలయ్యాయి. అందులో భాగంగా ఐఎంజీ ప్రతినిధులు హైదరాబాద్‌లో పర్యటించారు. అప్పటి సీఎస్, ప్రభుత్వ ఉన్నతాధికార్లతో పలుదఫాలు చర్చలు జరిపారు. రాష్ట్రానికి ఎంతో మేలు చేకూర్చి, క్రీడా ప్రావీణ్యానికి మెరుగులు దిద్దగల ప్రాజెక్టుపై అప్పటి సీఎస్, న్యాయశాఖ కార్యదర్శి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నతస్థాయి క్రీడాధికారులు పలుదఫాలు లోతైన చర్చలే జరిపారు. ప్రభుత్వంతో చర్చలు ఫలప్రదం కావడంతో రూ.700 కోట్లమేర పెట్టుబడిపెట్టి క్రీడాభివృద్ధికి అంగీకారం తెలిపింది ఐఎంజి. ఒప్పందంపై 2004 ఫిబ్రవరి 9న ఉత్తర్వులు జారీ అయ్యాయి. నాలుగు రోజుల్లోనే వందల ఎకరాలు ఇచ్చారంటూ నోటికొచ్చిన కూతలు, తప్పుడు ప్రచారాలు చేయడం వైకాపా కుహనా మేధావితనానికి పరాకాష్ట.

**ఆరోపణ:** తక్కువ ధరకు విలువైన భూములిచ్చేశారు..

**వాస్తవం:** ఇదొక తెలివి తక్కువ ఆరోపణ. ఐఎంజీ సంస్థకు కేటాయించిన భూమికి అతి సమీపంలోనే అంతర్జాతీయ బిజినెస్ స్కూలుకు ఎకరా రూ.25, 000 ధరతో భూకేటాయింపు జరిగింది. అక్కడే మైక్రోసాఫ్ట్ సంస్థకూ ఎకరా రూ.50 వేలు చొప్పున ప్రభుత్వం భూములు మంజూరు చేసింది. అదే రేటుకు ఐఎంజీకి కేటాయించడం తప్పా? నేడు మైక్రోస్టాఫ్, బిజినెజ్ స్కూల్స్ హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయి. ఐఎంజీ ప్రాజెక్టు కూడా పూర్తైవుంటే.. అదీ మరొక ఆణిముత్యమై ఉండేది.

**ఆరోపణ:** అనుభవం లేని సంస్థ ఐఎంజీ..?

**వాస్తవం:** ప్రపంచ ప్రసిద్ధ క్రీడాకారులు ఆంద్రీ ఆగస్సీ, మోనికా సెలెస్, పీట్ సంప్రాస్, మార్టినా హింగిస్, బోరిస్ బెకర్, విలియం సిస్టర్స్, టైగర్ వుడ్స్ (గోల్ఫ్), షూ మేకర్ (ఫార్ములా వన్ రేసర్) .. వంటి క్రీడా దిగ్గజాలు ఐఎంజిలో శిక్షణ పొందిన వారే. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన స్ఫూర్తి కారణంగా భారతదేశమే గర్వపడే రీతిలో ప్రపంచశ్రేణి క్రీడాకారులు /క్రీడాకారిణులు ఆంధ్రప్రదేశ్ నుంచి తయారయ్యారు. ఈనాటి కోనేరు హంపి, సానియా మీర్జా, పుల్లెల గోపీచంద్, కరణం మల్లీశ్వరి వంటి వారు మన రాష్ట్రానికి, దేశానికి వన్నె తెచ్చారు. అంతటి ఘనతనూ నీలి మీడియా వక్రీకరించడం సిగ్గుచేటు.

**ఆరోపణ:** ప్రభుత్వానికి ఆదాయ వనరులు ఎలా?

**వాస్తవం:** మన దేశంలో క్రీడాభివృద్ధికి స్టేడియంలు వంటి సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తుంటాయి. ఈ క్రీడా ప్రాంగణాలలో అంతర్జాతీయస్థాయి క్రీడా పోటీలు నిర్వహించాలంటే ఆమేరకు నిర్వహణ, ప్రపంచస్థాయి సౌకర్యాల కల్పన చేయవలసి ఉంటుంది. దీనివల్ల క్రీడా కార్యకలాపాలను వాణిజ్య ప్రయోజనపరంగా నిర్వహించే సౌలభ్యం కలుగుతుంది. ఈరకంగా వచ్చే ఆదాయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణా సౌకర్యం కల్పించే అవకాశం కలుగుతుంది. ఐఎంజి భారత్.. ప్రతి 2 నెలలకోసారి అంతర్జాతీయ క్రీడా పోటీలను నిర్వహించేందుకు సంసిద్ధత వ్యక్తపరిచింది. అలా లభించే ఆదాయంలో వాటా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికీ లభిస్తుంది. ప్రాజెక్టుకు సంబంధించిన కనీసంగా రూ.700 కోట్లు పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. సర్వీసు సెక్టార్‌లో భారతదేశంలోనే ఇది ఎక్కువ పెట్టుబడి. ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్రానికి చెందిన వేలాదిమంది యువకులకు ఉపాధి అవకాశం కలిగేదే.

**ఆరోపణ:** అమరావతిలోనూ బోగస్ కంపెనీలకు భూములు కట్టబెట్టారు..

**వాస్తవం:** రాజధాని అమరావతిపై మీ పగ చల్లారినట్టు లేదు. రైతుల త్యాగాలను కించపర్చేలా.. దుర్మార్గపు ఆరోపణలు తప్ప ఇంకేం చేయగలరు? రూపాయి పెట్టుబడి పెట్టకుండా, ప్రభుత్వంపై నమ్మకంతో త్యాగాలకు సిద్ధమై రైతాంగం లైనులో నిలబడి భూములు అప్పగించిన విషయం మీకు తెలిసింది కాదు. అద్భుతమైన రూపకల్పనపై బురదచల్లడం .. రాజధాని అమరావతిపై మీ పగలో భాగమే.

**ఆరోపణ:** జగన్ అధికారంలోకి రాకపోతే చంద్రబాబు రాష్ట్రాన్ని అమ్మేసేవారు..

**వాస్తవం:** ఎవరు అమ్మేసుకున్నారో ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజానీకం చూస్తూనే ఉంది. రాజధానిని మూడు ముక్కలు చేసి.. ప్రతి ముక్కలోని భూములనూ దిగమింగిన ఘనత వైసీపీది. మాట తప్పను, మడప తిప్పనంటూనే.. రాష్ట్రం గొంతు మెలితిప్పిన మీరు.. రాష్ట్రాభివృద్ధికి అహరహం శ్రమించే చంద్రబాబుపై విమర్శలు గుప్పిస్తారా?

# పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వైసీపీ రంగులను తొలగించాలి



- మచిలీపట్నంలో రాజకీయ పార్టీల వర్క్ షాప్ నిర్వహించిన ఎన్నికల అధికారులు
- గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా మచిలీపట్నంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు జిల్లా స్థాయిలో జరిగిన రాజకీయ పార్టీల సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ రిటర్నింగ్ ఆఫీసర్ గీతాంజలి శర్మకు వ్రాసిన వినతి పత్రాన్ని సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర్‌కు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు సమావేశంలో మాటా డుతూ... గన్నవరం నియోజకవర్గంలోని 306 పోలింగ్ కేంద్రాలకు సంబందించిన మెజారిటీ భవనాలు మండల పరిషత్ పాఠశాలలో, జిల్లా పరిషత్ పాఠశాలలో, పంచాయితీ భవనాలు, కమ్యూనిటీ హాల్లు, అంగన్వాడీ భవనాలు ఉన్నాయని, వీటి మీద ప్రస్తుతం వైసీపీ రంగులు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కీర్తిస్తూ ఆయన చిత్రపటాలు ఉన్నాయని, వీటిని తొలగించమని ఇప్పటికే గన్నవరం నియోజకవర్గ టీడీపీ, జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ద్వారా సీఈవోకి, జిల్లా కలెక్టర్‌కి, ఆర్.వోకి, ఈ.ఆర్.వోకి వ్రాతపూర్వకంగా ఇచ్చామని అయినా ఇంకా స్థానిక అధికారులు దీనిపై ఇప్పటి వరకు స్పందించలేదని ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేముందే ఈ రంగులను తొలగించి, ఓటర్లు వైసీపీ ప్రలోభాలకు లొంగకుండా చూడాలన్నారు. దీనిపై జిల్లా రెవెన్యూ అధికారి స్పందిస్తూ ఇప్పటికే ఈ విషయం మా దృష్టిలో ఉందని త్వరలోనే ఈ అంశంపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టీడీపీ ప్రతినిధి తంగిరాల శ్రీనివాసరావు, మచిలీపట్నం పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'కలలకు రెక్కలు' పథకం ఆడబిడ్డల చదువులకు అండ



- ఆడబిడ్డల చదువు ఆర్థిక కారణాలతో ఆగకుండా చూడటమే మా లక్ష్యం : బండారు సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): ఆడపిల్లలు తమ చదువులు, ఉద్యోగాల కోసం కన్న కలలను నిజం చేసుకునేందుకు తెలుగుదేశం, జనసేన తీసుకొచ్చిన కలలకు రెక్కలు పథకం ఆడబిడ్డల చదువులకు అండగా ఉంటుందని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం రావులపాలెం కొత్తకాలనీ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో కార్యక్రమం ఏర్పాటు చేసి కేకు కట్ చేయడం జరిగింది. అనంతరం జరిగిన పాత్రికేయ సమావేశంలో సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగింటి ఆడపడుచులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానని, మహిళా సాధికారత సాధించే విధంగా త్వరలోనే మన రాబోతుందని అన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల ఏ ఆడబిడ్డ చదువు మధ్యలో ఆగకూడదు అనే ఉద్దేశ్యంతోనే మహిళా దినోత్సవం రోజు ఈ పథకాన్ని వెలుగులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇంటర్ విజయవంతంగా పూర్తి చేసి ఉద్యోగం కోసం చదివే ఆడపిల్లలకు బ్యాంకుల ద్వారా రుణాన్ని ఇవ్వడంలో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం సదరు బ్యాంకు కు హామీగా ఉంతుందని అన్నారు.

## నవ్యాంధ్ర సుభిక్షంగా ఉండేలా

# త్రికూటేశ్వరుడ్ని ప్రార్థించా : ప్రత్తిపాటి

– టీడీపీ నాయకులతో కలిసి త్రికూటేశ్వరుడ్ని దర్శించుకున్న ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): పాలకుల చేతిలో మోసపోయిన నవ్యాంధ్రను కాపాడాలని పల్నాడు ప్రజల కొంగుబంగారం త్రికూటేశ్వరుడ్ని ప్రార్థించానని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులతో కలిసి ఆయన కోటప్పకొండ త్రికూటేశ్వరుడి సన్నిధిని దర్శించుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాబోయే రోజుల్లో ప్రజల బాధలు తీర్చే సర్కారు రావాలని శివయ్యకు ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు ఆయన తెలిపారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి వెలుగును ప్రసాదించే త్రికోటేశ్వరస్వామిగా కోటప్పకొండ క్షేత్రం భాసిల్లుతుందన్నారు. త్రికోటేశ్వరస్వామి కర్షక పక్షపాతి అని చెప్పారు. రైతులు పడుతున్న కష్టాలన్నీ తొలగిపోయి పాడి పంటలు, సిరి సంపదలతో రైతుల లోగిళ్లు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. యల్లమంద కోటయ్యగా కొలువైన ఆ బోళాశంకరుడు ఈ ప్రాంతవాసుల గుండెల్లో కొలువై ఉన్నాడని ఆయన చెప్పారు. 600 సంవత్సరాలుగా స్వామి ప్రజల పూజలు అందుకుంటున్నారని అన్నారు. పరమ శివుడు దక్షిణామూర్తి స్వరూపంతో ఉన్న ఏకైక క్షేత్రం రాష్ట్రంలో కోటప్పకొండ ఒక్కటే కావడం ఇక్కడి ప్రజల అదృష్టంగా ఆయన అభివర్ణించారు.

మహిళా దినోత్సవం రోజే ఈసారి పండుగ రావడం విశేషమన్నారు. మహిళా సాధికారత సాకారమైనప్పుడే అర్ధనారీతత్వానికి అసలైన అర్థం చేకూరుతుందన్నారు. కోటప్పకొండ తిరునాళ్ల అంటేనే ప్రభల పండగ అని ... పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భారీ ప్రభలు ఇక్కడికి వస్తాయన్న విషయం ముందే తెలిసినా.. ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపలేదన్నారు. కావూరు, బొప్పూడి, కమ్మవారిపాలెం, గోవిందపురం,



యడవల్లి, మద్దిరాల, అమీన్‌సాహెబ్‌పాలెం, అప్పాపురం, కోమటినేనివారిపాలెం ప్రభలను ప్రత్తిపాటి సందర్శించారు. ప్రభల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు లక్షలాది రూపాయలు వెచ్చించి ఈ ప్రభలను ఏర్పాటు చేశారు. ప్రభలు నిర్మించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పుల్లారావు అభినందనలు తెలిపారు. ప్రభల నిర్మాణం సమష్టితత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలకు ఈ ప్రభలు అద్దం పడతాయన్నారు. మార్గంమధ్యలో వివిధ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కేంద్రాలను, మంచినీటి కేంద్రాలు, మజ్జిగ పంపిణీ స్టాళ్లను పుల్లారావు ప్రారంభించారు. అనంతరం కొండ కింద ఉన్న కాకతీయ సత్రంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాకతీయ సత్రం నిర్వాహకులు ప్రత్తిపాటిని ఘనంగా సత్కరించారు.

# నెల్లూరులో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ

నెల్లూరు (చైతన్యరథం) : మహిళలు తలచుకుంటే అసాధ్యమైనది అంటూ ఏమీ లేదని, మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతూ పురుషులకు సవాళ్లు విసరడం అభినందనీయమని టీడీపీ మాజీమంత్రి పి.నారాయణ వ్యాఖ్యానించారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరులో టీడీపీ మహిళా నేతలలో కలిసి మంత్రి నారాయణ కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలను తోబుట్టువుల్లా చూసిన ఏకైక పార్టీ టీడీపీ అని గుర్తు చేశారు. విద్యా, ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయార్ధలతో ఆడబిడ్డల జీవితాల్లో పార్టీ వెలుగులు నింపిందని స్పష్టం చేశారు. మహిళలను మహాశక్తులుగా మార్చేందుకే "మహాశక్తి పథకం" ప్రకటించామన్నారు.

ఈ పథకం కింద చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేల చొప్పున ఆర్థిక సహాయం, ప్రతి మహిళకు నెలకు 15 వందల రూపాయలు ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా మహిళలకు 22 సంక్షేమ పథకాలను టీడీపీ అమలు చేసిందని పేర్కొన్నారు. ప్రతి తల్లి, చెల్లి, ప్రతి ఇల్లు బాగుంటేనే నిజమైన మహిళా సాధికారిత అని ఆ దిశగా అడుగులు వేద్దామని నారాయణ కోరారు. అనంతరం బీద జ్యోతి



మాట్లాడుతూ... మానవాళికి ప్రాణం పోసే మహిళా లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని విషెస్ తెలిపారు. మహిళలు లేని లోకాన్ని ఊహించుకోవటమే కష్టమన్న ఆమె గత ఐదేళ్లుగా సీఎం జగన్ పాలనలో మహిళలు పడిన అవస్థలు, ఆందోళన వర్ణించటం సాధ్యంకాదని పేర్కొన్నారు. దాడులు, దౌర్జనాలతో మహిళాలోకం బిక్కచచ్చి పోయిందన్నారు. కల్తీ మద్యంతో వైసీపీ ప్రభుత్వం లక్షలాది మంది మహిళల మాంగళ్యాలను తెంచిందని మండిపడ్డారు. మహిళలను ఇబ్బందులకు గురిచేసిన ఏపార్టీ ఎక్కువ కాలం మనుగడ సాధించిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెని అభివృద్ధి చేసుకుందాం రండి

- జగన్‌రెడ్డి పాలనలో గ్రామాలన్నీ సర్వనాశనం
- గెలిచిన తొలి రోజు నుండే గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం
- 'పల్లెబాట'లో గ్రామ సమస్యలపై పరిష్కారానికి వర్ల కుమార్ రాజా హామీ

పామర్రు (చైతన్యరథం): ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అన్యాయానికి గురైన ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేసి చూపించే వరకు విశ్రమించకుండా పని చేస్తానని తెలుగుదేశం పార్టీ పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. 33వ రోజు పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మొవ్వ మండలం పెద్దముత్తేవి గ్రామంలో పర్యటించారు. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ గెలిచిన రోజు నుండి దోపిడీకి తెరలేపాడు. గ్రామాల్లో ఇసుక, మట్టి నుండి సర్వం దోచుకున్నాడు. గ్రామాల్లో కనీస సదుపాయాలు కూడా కల్పించలేదు. చెరువుల్లో మట్టి తొలగింపు పనులు చేయలేదు. పంటకుంటల తవ్వకాలు, ఇంకుడు గుంతల తవ్వకాలేవీ చేసిన దాఖలాలు లేవు. పంచాయతీల నిధుల్ని పందికొక్కుల్లా బొక్కేశారు. ప్రజల ఆస్తుల్ని కూడా దిగమింగారు. ఎమ్మెల్యే కైలే అనిల్ ఇసుక మాఫియా కారణంగా



రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. రోడ్లపై ప్రయాణం అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి కల్పించారు. రోడ్లపై గుంతలు చూస్తేనే జగన్ రెడ్డి, ఎమ్మెల్యే కైలే అనిల్ పనితీరు అర్థమవుతోంది. ప్రజల బాధలు పట్టని ప్రభుత్వాన్ని రాష్ట్రం నుండి పారద్రోలాలి. పల్లెలను అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ కదలి రావాలి. యువత, ప్రజాప్రతినిధులంతా ఏకమై పనులు చేసేందుకు ముందుకు రావాలి. అధికారంలోకి రాబోయేది తెలుగుదేశమే. పామర్రులో తెలుగుదేశం విజయం సాధించిన తొలి రోజు నుండే గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి తీరుతామని వర్ల కుమార్ రాజా హామీ ఇచ్చారు.

# మహిళాలోకానికి అండగా తెలుగుదేశం పార్టీ

**- అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఇంటూరి**



**కందుకూరు (చైతన్యరథం):** మహిళాలోకానికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని నియోజవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటూరి అధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. నాగేశ్వరరావు సతీమణి సౌజన్య కేక్ కట్ చేసి మహిళలకు తినిపించారు. మహిళలకు ఆస్తిలో సమాన వాటా, చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించింది తెలుగుదేశం పార్టీనేనని గుర్తు చేశారు. ఇంకా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు అప్పట్లో స్వర్గీయ ఎన్టీఆర్, తరువాత నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేశారన్నారు. మహిళా శక్తి ముందు ఎవరైనా తలవంచాల్సిందే. వైసీపీ ప్రభుత్వంలో మహిళలను అవమానించారు, వారిపై లెక్కలేనన్ని అఘాయిత్యాలు, దారుణాలు జరిగాయి. పెరిగిన ధరలు, పన్నులు, చార్జీలతో కుటుంబాలను ఎలా నెట్టుకు రావాలా అని మహిళలు ఆందోళన చెందుతున్నారు. రాబోయే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వంలో ప్రతి మహిళకు నెలకు రూ.1500 రూపాయలు ఖాతాల్లో జమ చేస్తారు. ఏదాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఇంకా మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం.. ఎంతమంది పిల్లలు చదువుతుంటే ఎంతమందికి అమ్మ ఒడి అమలు చేస్తారు కార్యక్రమంలో కందుకూరు పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడపిల్లల కోసం చంద్రన్న కానుక

**- అధికారంలోకి వచ్చిన వెంటనే 'కలలకు రెక్కలు' పథకం**

**- వెల్లడించిన మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



మైలవరం (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు టీడీపీ అధినేత చంద్రబాబు యువతులకు తియ్యటి వార్త చెప్పారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి రాగానే 'కలలకు రెక్కలు' అనే పథకాన్ని చంద్రబాబు ప్రారంభిస్తారని అన్నారు. ఉన్నత చదువులవైపు వెళ్లాలని కోరిక ఉన్నా, ఆర్థిక పరిస్థితులు అనుకూలించని యువతుల కోసం ఈ పథకం ఉపయోగపడుతుందని అన్నారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు పైచదువులు చదివేందుకు తీసుకునే రుణాలకు ప్రభుత్వమే పూచీకత్తుగా ఉంటుంది. కోర్సు కాలానికి రుణంపై వడ్డీ కూడా ప్రభుత్వమే భరిస్తుంది. kalalakurekkalu.com వెబ్ సైట్ ద్వారా అర్హులైన విద్యార్థులు నమోదు చేసుకోవాలి. మహిళలంటే సమాజంలో సగం జనాభా మాత్రమే కాదు, సమాజ శక్తిలో సగం. మహిళలను తోబుట్టు వుల్లా చూసిన ఏకైక పార్టీ టీడీపీ అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారిలో ఆత్మవిశ్వాసం నింపి, ఆర్థిక స్వావలంబనకు తెలుగు దేశం నిరంతరం పని చేస్తోందన్నారు. మహిళలను మహాశక్తులుగా మార్చేందుకే మహాశక్తి పథకాన్ని ప్రకటించారని, ఈ పథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15,000 చొప్పున ఆర్థిక సాయం, ప్రతి మహిళకు నెలకు రూ.1,500 సాయం, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందజేయనున్నట్లు దేవినేని ఉమా చెప్పుకొచ్చారు.

# మహిళాదినోత్సవంనాడు ఆడపిల్లల కోసం చంద్రన్న కానుక ప్రకటన

**- అధికారంలోకి వచ్చిన వెంటనే కలలకు రెక్కలు పథకం**

**- గుంటూరులో పోస్టర్ ఆవిష్కరించిన తెలుగు మహిళలు**



**గుంటూరు (చైతన్యరథం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆడపిల్లల కోసం తియ్యటి వార్త చెప్పారని, రానున్న ఎన్నికల్లో టీడీపీ- జనసేన కూటమి విజయం సాధించగానే కలలకు రెక్కలు అనే పథకాన్ని ప్రారంభించనున్నారని గుంటూరు తెలుగుమహిళలు వెల్లడించారు. శుక్రవారం గుంటూరులో కలలకు రెక్కలు పథకానికి సంబంధించిన పోస్టర్ ను తెలుగుమహిళలు దాసరి జ్యోతి, నేపాకా పద్మావతి తదితరులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరో కీలక ముందడుగు వేశారని అన్నారు. 'కలలకు రెక్కలు' అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని ఆడబిడ్డల కోసం తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఏపీలో మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాపతి విజయలక్ష్మి, వకుల దేవి, రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసింది తెలుగుదేశంపార్టీయే !

**- తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్**



**పెడన (చైతన్యరథం) :** మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం అని పెడన నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పెడన పట్టణ మైనార్టీ విభాగం అధ్వర్యంలో శుక్రవారం పెడనలోని ముస్లిం ప్రముఖులను, పెద్దలను కలసి పెడన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి అభ్యర్థి అయిన తనను ఆశీర్వదించి ఆశీస్సులు అందించి గెలిపించవలసిందిగా కోరారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది అని,వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేసి మైనారిటీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. పెళ్లి కానుక పథకం కింద రూ.10 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కొనసాగించలేకపోయారని ప్రశ్నించారు.వక్ఫ్ భూములు అక్రమంగా కబ్జాకు గురవుతున్నాయని, టీడీపీ మళ్లీ అధికారంలోకి రాగానే వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని హామీ ఇచ్చారు. ముస్లింల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది టీడీపీయేనని జగన్ ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని పథకాలను పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణప్రసాద్, జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్, మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హొన్ను),మాజీ వైస్ చైర్మన్ పూలబాబు, ఖదీర్, వహాబ్ ఖాన్, గఫార్, హమీదుల్ల తదితరులు పాల్గొన్నారు.

# సవితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు



**- 1000 మందికి పసుపు,కుంకుమతో పాటు చీరల పంపిణీ**

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన సవితమ్మ**

పెనుకొండ (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు సవితమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట కేక్ కట్ చేసి వారందరికీ సవితమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా 1000 మంది మహిళలకు పసుపు ,కుంకుమతో పాటు చీరలు పంపిణీ చేశారు. అనంతరం పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

అనంతరం సవితమ్మ మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సంధర్భంగా మహిళా సాధికారత అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదని.. అదే విదంగా తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో మహిళా దినోత్సవం సందర్భంగా 'కలలకు రెక్కలు ' పథకం గూర్చి మహిళలకు వివరించారు, మహిళా సాధికారత, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేస్తేనే మహిళలకు రక్షణ ఉంటుందని ఆమె మహిళలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ మొదట్నుంచి పెద్దపీట వేస్తోంది. అన్న ఎన్టీఆర్ అదికారంలోకి రాగానే మహిళలకు రాజకీయాల్లో 9% శాతం రిజర్వేషన్లు కల్పించగా చంద్రబాబు స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగాలు, కళాశాలల్లో 33% రిజర్వేషన్లు అమలు చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళా సాధికారతకు మరిన్ని చర్యలు చేపడతామన్నారు. విరివిగా డ్వాక్రా రుణాలు అందించి వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తాం. గత టీడీపీ హయాంలో మహిళా రక్షణకు చంద్రబాబు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఫోర్త్ లయన్ యాప్, అభయ, షీ టీం ల ఏర్పాటుతో మహిళలపై నేరాలకు అడ్డుకట్ట వేశారు.

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు జరిగాయి. ఏపీని అత్యాచారాలకు అడ్డాగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రబాబు మహిళా పక్షపాతి. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వాళు నిలబడాలని డ్వాక్రా సంఘాల నియామకానికి శ్రీకారం చుట్టారు. ఈసారి అధికారంలోకి వచ్చాక మహిళల భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మహానాడు వేదికగా ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారు. ఇప్పటికే చంద్రబాబు దీపం పథకం కింద 65 లక్షలమందికి ఉచిత గ్యాస్ కలెక్షన్లు ఇచ్చారు. ఇప్పుడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం వల్ల మహిళలకు ఆర్థిక చేయూత అందించినట్లవుతుంది. ఈ ఐదేళ్లలో జగన్ రెడ్డి ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచాడు. ఇకపై పేద, మధ్య తరగతికి ఆ పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు ఉచిత బస్సు ప్రయాణం పథకం తెచ్చారు. పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారని కావున వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసుకోవాలని మహిళలకు పిలుపునిచ్చిన తెలుగుదేశం జనసేన పార్టీ పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన మహిళలను శాలువాతో సత్కరించి జ్ఞాపికతో తెలుగుదేశం - జనసేన పార్టీల విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని గౌరవించారు.

## మహిళా దినోత్సవం రోజున టీడీపీ -జనసేన కూటమి

# మహిళలకు సరికొత్త కానుక

- 'కలలకు రెక్కలు' పేరుతో యువతుల చదువుకు అండగా ఉంటాం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి మహిళల కోసం ఒక కొత్త పథకాన్ని విడుదల చేసినట్లు మాజీ మంత్రి పరిటాల సునీత తెలిపారు. [illegible]

[illegible]

## మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరు

- నియోజకవర్గ మహిళలకు సురేంద్రబాబు పిలుపు
- ప్రజా వేదికపై అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళల సమక్షంలో కేక్ కట్ చేసిన సురేంద్రబాబు



కళ్యాణదుర్గం (చైతన్యరథం): మహిళలు అనుకుంటే ఏ రంగంలో అయినా రాణించగలరని... [illegible]

[illegible]

## కదం తొక్కిన తెలుగు మహిళలు

- గుమ్మనూరు జయరాం వద్దు... జితేంద్ర గౌడ్ ముద్దు అంటూ నిరసన ర్యాలీ



గుంతకల్లు (చైతన్యరథం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుంతకల్లు తెలుగు మహిళల ఆధ్వర్యంలో గుమ్మనూరు జయరాం వద్దు... జితేంద్ర గౌడ్ ముద్దు అంటూ [illegible]

[illegible]



టీడీపీ, జనసేన మైదుకూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ [illegible] ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన [illegible] తెలుగుదేశం పార్టీలోకి 65 కుటుంబాలు చేరారు. [illegible]

## వైసీపీకి భారీ షాక్..



- 100 కుటుంబాలు టీడీపీలో చేరిక
- సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన గౌరు దంపతులు

పాణ్యం (చైతన్యరథం): [illegible] 100 వైసీపీ కుటుంబాలు [illegible]

## గడపగడపకు మండిపల్లికి సాదర స్వాగతం



- సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన

రామాపురం (చైతన్యరథం): [illegible]

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు సీఎం కావాలి : జయప్రకాశ్‌రెడ్డి



- సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపు

డోన్ (చైతన్యరథం): రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే [illegible]

చైతన్యరథం

# పటిష్టస్థితిలో భారత్

- ఇప్పటికి 255 పరుగుల ఆధిక్యం
- 8 వికెట్ల నష్టానికి 473 పరుగులు
- ఇంగ్లాండ్ తొలిఇన్నింగ్స్ 218




ధర్మశాల: భారత్, ఇంగ్లండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో చివరిదైన ధర్మశాల టెస్టులో రెండోరోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 473 పరుగులు చేసింది. దీంతో 255 పరుగుల అధిక్యంతో టీమిండియా పటిష్టమైన స్థితిలో నిలిచింది. కుల్దీప్ యాదవ్ (27 బ్యాటింగ్), జస్ప్రీత్ బుమ్రా (19 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. వీరిద్దరూ 9వ వికెట్ కు అజేయంగా 45 పరుగులు జోడించడం విశేషం. కుల్దీప్ యాదవ్, బుమ్రా జోడీ ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంది. వీరిద్దరూ పట్టుదలగా ఆడుతూ వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేశారు.

రెండవ రోజు ఆటలో హైలెట్స్ విషయానికి వస్తే.. కెప్టెన్ రోహిత్ శర్మ (103), శుభ్‌మన్ గిల్ (110) శతకాలతో చెలరేగారు. టీమిండియా భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్లడంతో వీరిద్దరూ కీలక పాత్ర పోషించారు. యువ బ్యాటర్లు దేవదత్ పడిక్కల్, సర్ఫరాజ్ ఖాన్ కూడా అదరగొట్టారు. మొదటి మ్యాచ్ ఆడుతున్న పడిక్కల్ వ్యక్తిగత స్కోరు 65 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఇక సర్ఫరాజ్ ఖాన్ 56 పరుగుల చేశాక షోయబ్ బషీర్ బౌలింగ్‌లో రూట్‌కి క్యాచ్ ఇచ్చి వెనుతిరిగాడు. ప్రస్తుతం క్రీజులో కుల్దీప్ యాదవ్ (27), జస్ప్రీత్ బుమ్రా (19) క్రీజులో ఉన్నారు.

ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ అత్యధికంగా 4 వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత టామ్ హార్ట్లీ 2 , బెన్‌స్టోక్స్, జేమ్స్ అండర్సన్ చెరో వికెట్ తీశారు.కాగా, ఇంగ్లండ్ ప్రధాన పేసర్ ఆండర్సన్ టెస్టుల్లో 700 వికెట్ల మైలురాయికి ఒక వికెట్ దూరంలో ఉన్నాడు.

తొలి ఇన్నింగ్స్‌లో భారత్ బ్యాటింగ్: యశస్వి జైస్వాల్ (57), రోహిత్ శర్మ(103), శుభ్‌మాన్ గిల్(110), దేవ్‌దత్ పడిక్కల్ (65), సర్ఫరాజ్ ఖాన్ (56), రవీంద్ర జడేజా (15), ధ్రువ్ జురెల్ (15), రవిచంద్రన్ అశ్విన్ (0), కుల్దీప్ యాదవ్ (27 నాటౌట్), జస్ప్రీత్ బుమ్రా (19 నాటౌట్) చొప్పున పరుగులు చేశారు.

కాగా ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 218 పరుగులకే కుప్పకూలింది. కుల్దీప్ యాదవ్ 5, రవిచంద్రన్ అశ్విన్ 4, రవీంద్ర జడేజా 1 చొప్పున వికెట్లు తీశారు.




యశస్వి ధనాధన్..

## రికార్డుల మీద రికార్డులు

ధర్మశాల: స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పేరిట ఉన్న ఓ రికార్డును.. టెస్టుల్లో సూపర్ ఫామ్‌ని కొనసాగిస్తున్న టీమ్ ఇండియా యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ బ్రేక్ చేశాడు. ఇంగ్లాండ్‌పై ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో జైస్వాల్ 655 పరుగులు చేశాడు. 2018లో స్వదేశంలో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కోహ్లీ 655 పరుగులు చేశాడు. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 57 పరుగులు చేయటంతో ఇంగ్లాండ్ జట్టుపై అత్యధిక రన్స్ (712) చేసిన భారత ఆటగాడిగా ఘనత అందుకున్నాడు. ఈ క్రమంలోనే ఓ ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో 700కు పైగా రన్స్ చేసిన రెండో భారత ఆటగాడిగానూ జైస్వాల్ రికార్డు సృష్టించాడు. సునీల్ గవాస్కర్ వెస్టిండీస్‌పై రెండుసార్లు (774 పరుగులు, 1971లో.. 732 పరుగులు, 1979లో) ఈ ఘనత సాధించాడు.

### తొలి భారత ఆటగాడిగా

టెస్టుల్లో తక్కువ (9) మ్యాచ్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేసుకున్న తొలి భారత ఆటగాడిగానూ యశస్వి రికార్డు సృష్టించాడు. అంతకుముందు సునీల్ గవాస్కర్, ఛతేశ్వర్ పుజారా 11 మ్యాచ్‌ల్లో ఈ ఘనత సాధించారు. అరంగేట్రం చేసిన అనంతరం తక్కువ రోజుల్లో (239) 1000 రన్స్ చేసిన భారత ప్లేయర్‌గానూ ఈ యువ ఆటగాడు నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు రాహుల్ ద్రవిడ్ (299 రోజులు) పేరిట ఉండేది. వినోద్ కాంబ్లీ 14 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు చేస్తే జైస్వాల్ 16ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత అందుకున్నాడు. టెస్టుల్లో ఒకే జట్టుపై అత్యధిక సిక్సులు కొట్టిన భారత బ్యాటర్ కూడా జైస్వాలే. ఇంగ్లాండ్‌పై 26 సిక్సులు కొట్టి సచిన్ (25 సిక్సులు.. ఆస్ట్రేలియాపై)ను అధిగమించాడు.

## పశ్చిమబెంగాల్ నుంచి ఎంపీగా బరిలోకి..

# బీజేపీలోకి షమీ?

మరో స్టార్ క్రికెటర్ రాజకీయాల్లోకి అడుగు పెట్టనున్నట్లు తెలుస్తోంది. టీమ్‌ఇండియా పేసర్ మహమ్మద్ షమి బీజేపీలో చేరనున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆయన పశ్చిమ బెంగాల్ నుంచి పోటీ చేయనున్నట్లు పేర్కొన్నాయి. ఎన్నికల్లో పోటీ విషయమై ఇప్పటికే బీజేపీ అధిష్టానం ఈ క్రికెటర్‌ను సంప్రదించినట్లు సమాచారం. ఈ చర్చలు సానుకూలంగా జరిగాయని, అయితే పార్టీ ప్రతిపాదనపై షమి తన నిర్ణయాన్ని ఇంకా వెల్లడించలేదని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. పశ్చిమ బెంగాల్‌లోని బసిర్‌హత్ నియోజకవర్గం నుంచి ఆయనను బరిలోకి దించాలని బీజేపీ భావిస్తోంది. తద్వారా మైనార్టీల ఓట్లను ఆకర్షించాలనేది కాషాయ పార్టీ వ్యూహంగా తెలుస్తోంది. ప్రస్తుతం బసిర్‌హత్ నియోజకవర్గానికి తృణమూల్ కాంగ్రెస్ తరపున నుస్రత్ జహాన్ ఎంపీగా ఉన్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన సందేశ్‌ఖాలీ ప్రాంతం ఈ నియోజకవర్గ పరిధిలోనిదే. ఇదిలా ఉండగా... ఇటీవలే షమి తన కుడికాలి చీలమండకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. దీంతో ఈ నెలాఖరున ప్రారంభమయ్యే ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరమయ్యారు. ఈ సర్జరీ విషయాన్ని షమి సోషల్ మీడియాలో వెల్లడించగా.. ప్రధాని మోదీ స్పందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గతేడాది వన్డే ప్రపంచకప్ టోర్నీ ఫైనల్‌లో భారత్ ఓడిపోయిన తర్వాత కూడా ప్రధాని టీమిండియా ఆటగాళ్లను కలిసి ఓదార్చిన విషయం తెలిసిందే. ఆ టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబర్చిన షమిని మోదీ ప్రత్యేకంగా అభినందించారు.




సింహం నక్కల మీదకు వస్తే

# వార్ అవ్వదురా లఫూట్!



నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా కెఎస్ రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో ఎన్‌బీకే 109' వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే! శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. బాలకృష్ణ-బాబీ కాంబినేషన్ కారణంగా ఇప్పటికే ఏర్పడిన అంచనాలను ఈ గ్లింప్స్ మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంది. యాక్షన్ సీక్వెన్స్‌తో రూపొందించిన గ్లింప్స్‌లో బాలకృష్ణను దర్శకుడు బాబీ 'నేచురల్ బోర్న్‌కింగ్"గా చూపించారు. కూల్‌గా,ప్రశాంతంగా కనిపిస్తూనే తనదైన శైలిలో పవర్ ఫుల్ డైలాగ్‌తో అదరగొట్టారు బాలయ్య.

బాలకృష్ణ తన టూల్ బాక్స్‌లో ఆయుధాలతోపాటు మాన్షన్‌హౌస్ ఆల్కహాల్ బాటిల్‌ని తీసుకెళ్లడం కూడా చూడవచ్చు. గూండాలు తన వైపు పరుగెత్తుకుంటూ వస్తుంటే, బాలయ్య కూల్‌గా ఆల్కహాల్ తాగడం ఆకట్టుకుంది. "ఏంట్రా వార్ డిక్లేర్ చేస్తున్నావా?" అని ప్రత్యర్థి గ్యాంగ్‌లోని వ్యక్తి అడగగా.. "సింహం నక్కల మీదకు వస్తే వార్ అవ్వదురా లఫూట్.. ఇట్స్ కాల్డ్ హంటింగ్" అంటూ పవర్ ఫుల్ డైలాగ్‌తో బాలకృష్ణ వేట మొదలుపెట్టడం గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది.

ధనుష్, నాగ్‌లతో శేఖర్ కమ్ముల చేస్తున్న

సినిమా టైటిల్..

# కుబేర

అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అద్భుతమైన చిత్రాలను రూపొందించడంలో మంచి పేరు తెచ్చుకున్న డైరెక్టర్ శేఖర్ కమ్ముల... ప్రస్తుతం తమిళ స్టార్ హీరో ధనుష్, కింగ్ నాగార్జునతో ఓ మల్టీ స్టారర్ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. శ్రీ నారాయణ్ దాస్ కె నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి (ఏషియాన్ గ్రూప్ యూనిట్) బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. మహాశివరాత్రిని పురస్కరించుకుని మేకర్స్ ఈ చిత్ర టైటిల్‌తో కూడిన ఫస్ట్‌లుక్‌ని విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు 'కుబేర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు.

అంతకు ముందు ఫస్ట్ లుక్ మహాశివరాత్రికి అని తెలుపుతూ విడుదల చేసిన త్రిశూల పోస్టర్ అందరినీ ఆకర్షించగా.. ఇప్పుడు టైటిల్ లుక్ రిలీజ్ మాత్రం కాస్త ఆలస్యం అవుతుందని మేకర్స్ ప్రకటించారు. టైటిల్ పరంగా చూస్తే..శేఖర్ కమ్ముల ఈఇద్దరు స్టార్స్‌తో ఓ వినూత్నమైన చిత్రం చేస్తున్నారనే చెప్పుకోవచ్చు. ఎందుకంటే, శేఖర్ కమ్ముల ఎంత సెన్సిబుల్ డైరెక్టరో.. ఆయన సినిమా టైటిల్స్ కూడాఅంతే సెన్సిబుల్‌గా ఉంటాయి. కానీ 'కుబేర' టైటిల్ వింటుంటే మాత్రం ఇదేదో ఊరమాస్ చిత్రం అనేలా అనిపిస్తుంది. మరి శేఖర్ కమ్ముల ఈచిత్రాన్ని ఏ తరహాలో రూపొందిస్తున్నారనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్సే. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ వచ్చే అవకాశం ఉంది. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# భైరవ వచ్చేశాడు!

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కల్కి 2898' ఏడీ'. దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా మేకర్స్ ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు.ఈ చిత్రంలో ప్రభాస్ క్యారెక్టర్‌ను రివీల్ చేశారు. ఇందులో ప్రభాస్ 'భైరవ'గా కనిపించనున్నారు. ఈ విషయాన్ని కొత్త పోస్టర్ విడుదల చేసి తెలిపారు. పోస్టర్‌లో ప్రభాస్ స్టైలిష్‌గా, ఇంటెన్స్ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈలుక్ వైరల్ అవుతోంది. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రం గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు. "మహాభారతం', స్టార్ వార్స్...రెండింటినీ చూస్తూ, వింటూ పెరిగాను. ఈ రెండు ప్రపంచాలను కలిపే ఒక గొప్ప సినిమా చేయాలనుకున్నప్పుడు 'కల్కి 2898 ఏడీ' పుట్టింది. ఈ సినిమా కూడా మహాభారతం కాలం నుంచి మొదలై 2898లో పూర్తవుతుంది. అందుకే సినిమాకు ఆటైటిల్ పెట్టాం. సినిమా 6000 సంవత్సరాల మధ్య జరిగే కథని చూపిస్తుంది. సినిమాలో ప్రధాన మైన పాత్రలన్నీ ఇండియన్ మైథాలజీ చుట్టే ఉంటాయి. భవిష్యత్తు ప్రపంచం ఎలా ఉంటుందో చూపే ప్రయత్నం కూడా చేశాం.ఈక్రమంలోనే ఓ ఊహా ప్రపంచాన్ని క్రియేట్ చేశాం.' అని తెలిపారు.ఈ ఏడాది మే 9న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన దీపిక పదుకొణె కథానాయికగా నటిస్తుండగా కమల్‌హాసన్, అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సి.అశ్వినీదత్ నిర్మిస్తున్నారు.





# ఉక్రెయిన్‌కు 10వేల డ్రోన్లు

- రష్యాను ఎదుర్కోవడానికే..
- బ్రిటన్ రక్షణ మంత్రి కీవ్‌లో

లండన్: రష్యాను సమర్థంగా నిలువరించడానికి ఉక్రెయిన్‌కు 10 వేల డ్రోన్లు అందిస్తామని బ్రిటన్ తెలిపింది. ఆ దేశ రక్షణ మంత్రి (గ్రాంట్ షాప్స్) కీవ్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయిన సందర్భంగా ఈ ప్రకటన చేశారు. గతంలో డ్రోన్ల కోసం ఉక్రెయిన్‌కు 256 మిలియన్ డాలర్ల ప్యాకేజీని బ్రిటన్ ప్రకటించింది. దానికి అదనంగా మరో 160 మిలియన్ డాలర్లను కమికేజ్ డ్రోన్ల కోసం కేటాయించారు. ఆయుధ ప్యాకేజీలో.. నౌకలను లక్ష్యం చేసుకుని దాడి చేయగల 1,000 కమికేజ్ (వన్వే అటాక్) డ్రోన్లు ఉండనున్నాయి. యూకే అందించిన ఆయుధాలతో ఉక్రెయిన్ బలగాలు నల్ల సముద్రంలో రష్యా నౌకాదళంపై సమర్థంగా దాడి చేస్తున్నట్లు షాప్స్ తెలిపారు. రెండు రోజుల క్రితం సైతం నల్లసముద్రంలో పెట్రోలింగ్ చేస్తున్న రష్యా యుద్ధనౌకను ఉక్రెయిన్ సముద్ర డ్రోన్లు ధ్వంసం చేశాయి. ఈ ఘటనలో అది తీవ్రంగా దెబ్బతింది.




# గాల్లో విమానం.. ఊడిన టైరు!

విమానం టేకాఫ్ తీసుకుని గాల్లోకి ఎగురుతుండగా, చక్రం ఒకటి ఊడి కారు మీద పడటంతో వాహనం నుజ్జునుజ్జయ్యింది. యునైటెడ్ ఎయిర్లైన్స్‌కు చెందిన విమానంలో ఈ సంఘటన చోటుచేసుకోవడంతో అప్రమత్తమైన పైలట్లు వెంటనే దారిమళ్లించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 777-200 విమానం గురువారం ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జపాన్‌లోని ఒసాకాకు బయల్దేరింది. అయితే టేకాఫ్ అయిన కొద్దిసేపటికే వెనుక వైపున ల్యాండింగ్ గేర్లోని ఓ టైరు ఊడిపోయింది. అది విమానాశ్రయంలోని పార్కింగ్ స్థలంలోవున్న కారుపై బలంగా పడి తీవ్రంగా ధ్వంసమైంది. టైరు ఊడిన విషయాన్ని గుర్తించిన పైలట్లు వెంటనే విమానాన్ని దారిమళ్లించి లాస్‌ఏంజిల్స్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దించేశారు. సురక్షితంగా ల్యాండ్ అయ్యిందని.. అందులోని ప్రయాణికులను మరో విమానంలో గమ్యస్థానానికి పంపించామని ఎయిర్ పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఘటన సమయంలో విమానంలో 235 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు. తాజా ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

### అప్పుడు భారత్‌కు జరిగిన అన్యాయంపై..

# ప్రపంచం స్పందించలేదు



టోక్యో: గ్లోబల్ సౌత్‌లోని భాగస్వామ్య దేశాలకు భారత్‌పై నమ్మకముందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. చైనా మాత్రం ఆయా దేశాల సమస్యలు వినేందుకు గతేదాది భారత్ ఏర్పాటు చేసిన రెండు సమావేశాలకూ రాలేదని తెలిపారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన ఓ కార్యక్రమంలో రష్యా ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడుతూ.. గతంలో భారత్‌కు అన్యాయం జరిగితే ప్రపంచం స్పందించలేదన్నారు.

**అప్పుడు మాకు అన్యాయం జరిగింది**

"ప్రపంచ రాజకీయాల్లో కొన్ని దేశాలు ఒక సమస్యను తీసుకుని దాన్నే ప్రధానంగా ప్రస్తావిస్తాయి. వాటి గురించి భారత్‌కు బాగా తెలుసు. మాకు స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే.. ఉద్రిక్తతలు ఎదుర్కొన్నాం. మా సరిహద్దులు మార్చే ప్రయత్నం జరిగింది. ఇప్పటికీ మా భూభాగం కొంత ఆక్రమణకు గురైంది. ప్రపంచం దాని గురించి మాట్లాడదు. ఇప్పుడు కొన్ని సూత్రాలు పాటించాలని భారత్‌కు చెబుతున్నాయి. ఇలాంటివాటిని గత 80 ఏళ్లుగా చూస్తున్నాం. అప్పుడు మాకు అన్యాయం జరిగింది. ఇప్పుడు అదే ఇతర దేశాలకు జరగాలని కోరుకోవడంలేదు. ఈ విషయంలో మేం చాలా స్పష్టంగా ఉన్నాం. భారత ప్రధాని.. రష్యా అధ్యక్షుడివైపు ఉన్నారు. ఈ యుద్ధం ముగిసిపోవాలని మేము ఎదురుచూస్తున్నాం" అని జైశంకర్ వ్యాఖ్యానించారు.

**చైనా వైఖరిపై విమర్శలు**

"జీ20 అధ్యక్ష బాధ్యతలు భారత్ చేపట్టిన తర్వాత కూడా తమ ఆందోళనలను పరిగణనలోకి తీసుకోలేదని గ్లోబల్ సౌత్ దేశాలు భావించాయి. అందుకే గతేదాది 125 దేశాల సమస్యలు వినేందుకు రెండుసార్లు సమావేశాలను ఏర్పాటు చేశాం. కానీ, చైనా మాత్రం ఈ భేటీలకు హాజరుకాలేదు. ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో గ్లోబల్ సౌత్ బాగా ప్రాచుర్యం పొందింది. ఆయా దేశాల సమస్యల గురించి ఎవరు ప్రస్తావిస్తున్నారనేది వాళ్లకు తెలుసు" అని జైశంకర్ అన్నారు.

**ఇరు దేశాల భాగస్వామ్యం మారదు**

భారత్-జపాన్ భాగస్వామ్యం ఇండో-పసిఫిక్ సహా, ఇరు దేశాలకు చెందిన అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ప్రపంచంలో, ఇండో పసిఫిక్‌లో మార్పులు జరిగినా.. భారత్- జపాన్ మధ్య సంబంధాల్లో మాత్రం ఎలాంటి మార్పు ఉండదని అన్నారు. ఇరు దేశాల సంయుక్త కార్యకలాపాలు క్వాడ్ బలాన్ని మరింత విస్తృతం చేశాయన్నారు.

### 93 ఏళ్ల వయసులో

# 'ఐదో' పెళ్లికి రెడీ

వాషింగ్టన్: ప్రముఖ ఆస్ట్రేలియన్-అమెరికన్ వ్యాపారవేత్త రూపర్ట్ మర్డోక్ మళ్లీ వార్తల్లో నిలిచారు. 93 ఏళ్ల వయసులో ఆయన ఐదోసారి పెళ్లికి సిద్ధమయ్యారు. మరోక్ ఇటీవలే తన ప్రియురాలు 67 ఏళ్ల ఎలీనా జుకోవాతో ఎంగేజ్ మెంట్ చేసుకున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఏడాది జూన్లో కాలిఫోర్నియాలోని మరోక్ ఎస్టేట్లో వీరి వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ బిలియనీర్‌కి ఇది ఐదో వివాహం కాగా.. ఆరోసారి ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. గతేదాది ఆన్ లెస్లీ స్మిత్‌తో ఎంగేజ్‌మెంట్ జరగ్గా.. నెల వ్యవధిలోనే ఆ బంధానికి ముగింపు పలికారు. ఆ తర్వాత కొన్ని నెలలకు తన మాజీ భార్యల్లో ఒకరైన విన్డే డెంగ్ ఇచ్చిన పార్టీలో మర్డోక్‌కు జుకోవా పరిచయమయ్యారు. అప్పటి నుంచి డేటింగ్‌లో ఉన్న వీరు.. త్వరలోనే వివాహం చేసుకోనున్నారు. రష్యాకు చెందిన జుకోవా అమెరికాకు వలస వచ్చారు. గతంలో ఆమెకు మాస్కో ఆయిల్ బిలియనీర్ అలెగ్జాండర్‌తో వివాహమైంది. వీరి కుమార్తె దాషా.. రష్యన్ ఒలిగారస్‌ను పెళ్లి చేసుకుని విడిపోయారు.

### పాఠశాలలపై

# బందిపోట్ల దాడి, కిడ్నాప్

నైజీరియాలోని పాఠశాలలపై సాయుధ మూకలు దాడిచేసి, 280మందికి పైగా చిన్నారులను కిడ్నాప్ చేశారు. కదున్నా రాష్ట్రంలోని చికున్ జిల్లాలోని పాఠశాలల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. నైజీరియాలో ఇటువంటి ఘటనలు సాధారణమే అయినప్పటికీ.. ఇంత భారీ సంఖ్యలో విద్యార్థులను కిడ్నాప్ చేయడం సంచలనం రేపుతోంది. కురిగా పాఠశాల ప్రాంగణంలోకి ముష్కరుల గుంపు ప్రవేశించింది. గాల్లోకి కాల్పులు జరుపుతూ అందరినీ భయభ్రాంతులకు గురిచేసింది. పలువురు విద్యార్థులతోపాటు సిబ్బంది చాకచక్యంగా తప్పించుకున్నప్పటికీ.. టీచర్‌తోపాటు 187 మందిని అపహరించుకెళ్లారు. మరో ప్రైమరీ పాఠశాల నుంచి 125 మందిని కిడ్నాప్ చేయగా, వారిలో 25 మంది తప్పించుకున్నారు. ఇలా మొత్తంగా 280 మందికి పైగా చిన్నారులను ఎత్తుకెళ్లినట్లు అంచనా. దీనిని ధ్రువీకరించిన స్థానిక గవర్నర్.. విద్యార్థులంతా 8 నుంచి 15 ఏళ్ల వయసులోపు వారేనని పేర్కొన్నారు. వారిని కాపాడేందుకు సాయుధ బలగాలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించారు. పాఠశాలలపై బందిపోట్లు వరుస దాడులకు పాల్పడటం నైజీరియాలో సర్వసాధారణం. వాయువ్య, మధ్య ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు మరింత ఎక్కువ. కిడ్నాప్ చేసి భారీ స్థాయిలో నగదు డిమాండ్ చేయడం వీరికి అలవాటు. అయితే, ఇటీవల ఈతరహా దాడులు తగ్గుముఖం పట్టినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మరో భారీ కిడ్నాప్నకు పాల్పడటం సంచలనం రేపింది.

# ప్రతీకారాన్ని తిరస్కరించండి

### ట్రంప్‌పై విరుచుకుపడిన బైడెన్ ◆ 'స్టేట్ ఆఫ్ ది యూనియన్'లో ప్రసంగం



వాషింగ్టన్: రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ముందున్న డొనాల్డ్ ట్రంప్ దేశానికి ప్రమాదకరమని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. పగ, ప్రతీకారంతో బరిలోకి దిగుతున్న ఆయన్ను ఎన్నికల్లో తిరస్కరించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఉభయ సభలనుద్దేశించి ఏటా చేసే 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగంలో బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. "జీవితం నాకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని స్వీకరించడం నేర్పింది. నిజాయతీ, మర్యాద, గౌరవం, సమానత్వం.. అమెరికాను నిర్వచించిన ఈ విలువలపైనే మన భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, ఇప్పుడు కొంత మంది పగ, ప్రతీకారంతో కూడిన అమెరికాను చూస్తున్నారు" అంటూ పరోక్షంగా ట్రంప్‌పై బైడెన్ విరుచుకుపడ్డారు. తయారీ, మౌలిక వసతుల రంగంలో తన హయాంలో జరిగిన అభివృద్ధిని ఆయన వివరించారు. ఉక్రెయిన్‌కు మరింత సాయం అందించేందుకు సహకరించాలని కాంగ్రెస్‌ను కోరారు. ఔషధ ధరలను తగ్గించటం, కఠిన వలస విధానాల రూపకల్పనపై కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు..

గాజాలో ఇజ్రాయెల్ యుద్ధానికి మద్దతునివ్వటంపై సొంత పార్టీనుంచే బైడెన్ విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తాజా ప్రసంగంలో వాటిని తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఇరుపక్షాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేస్తున్నామని ప్రకటించారు. గాజాకు మానవతా సాయం అందించడం కోసం ప్రత్యేకంగా ఓ నౌకాశ్రయాన్నే ఏర్పాటు చేశామని చెప్పారు. మరింత సాయాన్ని అందించేందుకుగానూ కాంగ్రెస్ మద్దతు కోసం చేస్తున్న ప్రయత్నాలకు రిపబ్లికన్లు అడ్డు నిలుస్తున్నారని ఆరోపించారు.

బైడెన్ వయసుపైనా తీవ్ర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. వయోభారం నేపథ్యంలో మరోసారి అధ్యక్ష పదవికి ఆయన అనర్హుడంటూ విమర్శలు వస్తున్నాయి. తాజా ప్రసంగంలో వాటికీ బైడెన్ సమాధానం ఇచ్చారు. వయసు ముఖ్యం కాదని.. విధానాలపైనే దృష్టి సారించాలని వ్యాఖ్యానించారు. మరోవైపు గాజాలో కాల్పుల విరమణను కోరుతూ అనేకమంది రోడ్లపై నిరసనలు చేపట్టారు. దీంతో బైడెన్ కాన్వాయ్ మరో మార్గంలో క్యాపిటల్ హిల్‌కు చేరుకోవాల్సి వచ్చింది.

**మిత్రులతో మా బంధం పునరుజ్జీవింప చేశాం**

చైనా తన అసంబద్ధ ఆర్థిక విధానాలతో ముందుకెళ్తోందని అంటూనే భారత్, ఆస్ట్రేలియా, జపాన్‌వంటి మిత్రదేశాలతో అమెరికా తన భాగస్వామ్యాన్ని పునరుజ్జీవింపజేసిందని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. తైవాన్‌తో ఘర్షణలకు దిగుతున్న చైనా -శాంతికి విఘాతం కలిగిస్తోందని చెప్పారు. వార్షిక 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగంలో తమ ప్రభుత్వ విధానాలను ప్రకటిస్తూ బైడెన్ వ్యాఖ్యలు చేశారు. చైనాతో తాము పోటీ మాత్రమే కోరుకుంటున్నామని.. వివాదాలు కాదన్నారు. చైనా పురోగమిస్తుంటే, అమెరికా వెనుకబడుతోందని ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీ సభ్యులు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన ఆర్థిక వ్యవస్థగా అగ్రరాజ్యం కొనసాగుతోందన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ జీడీపీ గణనీయంగా పెరిగిందన్నారు. చైనాతో వాణిజ్య లోటు దశాబ్దకాలంలోనే కనిష్ఠానికి చేరిందన్నారు. చైనా ఆయుధాల్లో అమెరికాకు చెందిన అత్యాధునిక సాంకేతికత వినియోగానికి అనుమతించడం లేదన్నారు. 21 శతాబ్దంలో చైనాతోనేకాకుండా ఇతర దేశంతోనైనా గెలుపొందేందుకు అమెరికా బలంగా ఉందన్నారు. సూపర్ ట్యూస్ ప్రైమరీ ఎన్నికల్లో గెలుపు తర్వాత రిపబ్లికన్ పార్టీ తరపున ట్రంప్, డెమోక్రాటిక్ నుంచి బైడెన్ అధ్యక్ష పీఠం కోసం మరోసారి తలపడడం దాదాపు ఖాయమైంది. ఈ నేపథ్యంలో తాజా వార్షిక ప్రసంగంలో ట్రంప్‌పై బైడెన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన గెలుపు దేశానికి చాలా ప్రమాదమని వ్యాఖ్యానించారు.

చైతన్యరథం


కలలకు రెక్కలు
ఇకపై మన ఆడబిడ్డలు ఆర్థిక పరిస్థితి సహకరించక
ఇంటికే పరిమితం అవ్వాల్సిన అవసరం లేదు.
ఆంధ్రప్రదేశ్ యువతుల కలలకు రెక్కలు ఇవ్వనుంది టీడీపీ-జనసేన
మీ విద్య రుణానికి ఇక పై మేము గ్యారెంటీ
మీరు కోర్సు చదివిన కాలానికి అయ్యే ఖర్చుకు
పూర్తి వడ్డీ మన ప్రభుత్వమే చెల్లిస్తుంది !
01 వెంటనే www.Kalalakurekkalu.com వెబ్ సైట్ కు వెళ్ళండి, పేరు నమోదు చేయండి
02 దేశంలో ఎక్కడైనా మీరు చదవాలనుకుంటున్న కోర్సును ఎంచుకోండి
03 మీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను డౌన్ లోడ్ చేసుకుని భద్రపరుచుకోండి